


PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక

# ప్రజాసీమ

జాతీయ తెలుగు దినపత్రిక



విలేకరులు కావలెను.

నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్న నేటి దినపత్రిక ప్రజాసీమ పత్రికలో పనిచేసేందుకు నియోజకవర్గ ఇన్‌చార్జులు, మండల విలేకరులు కావలెను

సంప్రదించవలసిన నెంబర్లు

8074596109, 9676747256



ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 30 | మంగళవారం 5, మే 2026 | పేజీలు : 08 | వెల: 02

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari





## తమిళనాట మరోమారు సినీ


# ప్రభంజనం

- మామూలు నటుడి విశ్వరూప ప్రదర్శనం
- ఎంజిఆర్, జయలలిత తరవాత అంతటి విజయం
- సామాన్యుడిగా వచ్చి అసామాన్యుడి ఎదిగిన విజయ్

## మోదీ దార్శనికతపై ప్రజల విశ్వాసం

# పెరుగుతోంది

అమరావతి, మే 4 : ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల నేపథ్యంలో పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరిలో ఎన్డీఏ అభ్యర్థులు ముందంజలో కొనసాగుతున్న తరుణంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రజలు మరోసారి ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వానికి మద్దతు తెలుపుతున్నారని సీఎం పేర్కొన్నారు. ఎన్నికల ఫలితాల ట్రెండ్‌ను పరిశీలిస్తే ఎన్డీఏ అభ్యర్థుల ప్రదర్శన స్పష్టంగా కనిపిస్తోందని చెప్పుకొచ్చారు. ప్రజల్లో మోదీపై విశ్వాసం తగ్గలేదని, మరింతగా పెరిగిందని అభిప్రాయపడ్డారు. దేశ అభివృద్ధి దిశగా కేంద్రప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలు తమ ఓటు ద్వారా మద్దతు ఇస్తున్నారని వ్యాఖ్యానించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా సీఎం పోస్టు పెట్టారు.



**'వికసిత భారత్' లక్ష్యానికి మద్దతు..**

2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలనే 'వికసిత భారత్' లక్ష్యానికి ప్రజలు మద్దతు తెలుపుతున్నారని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఈ దిశగా కేంద్రప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ప్రజల్లో విశ్వాసాన్ని

2 లో

## ప్రజా సంపదపై

# మాఫియా నీడ?



- మంగంపేట బెరైటీస్ పై తిరుపతి రౌండ్ టేబుల్‌లో గంభీర హెచ్చరికలు
- న్యాయ విచారణ డిమాండ్ - రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాల సంకేతాలు



ఏపీ బ్యూరో(ప్రజా సీమ) : తిరుపతి నగరంలోని వేమన విజ్ఞాన కేంద్రం ఆదివారం ఒక కీలక వేదికగా మారింది. ఇది సాధారణ సమావేశం కాదు. మంగంపేట బైరెటీస్ గనుల చుట్టూ తిరుగుతున్న వేల కోట్ల రూపాయల అనుమానాస్పద వ్యవహారాలపై ప్రజల కోపం, కార్మికుల ఆవేదన, రాజకీయ–సామాజిక శక్తుల ఆందోళన. సీఐటీయూ ఆధ్వర్యంలో జరిగిన ఈ రౌండ్ టేబుల్ సమావేశం సారం ఏంటంటే "ఇది కేవలం గనుల సమస్య కాదు, భవిష్యత్ తరాలకు సంబంధించిన ప్రకృతి వనరులు కనుమరుగయ్యే అంశం".

**వ్యవస్థీకృత దోపిడీకి సంకేతం**

సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు సీహెచ్ నర్సింగరావు తన ప్రసంగంలో నేరుగా ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకున్నారు. "వేల కోట్ల అవినీతి జరుగుతుంటే ప్రభుత్వం మౌనంగా ఎందుకు ఉంది'' అనే ప్రశ్న సభలో ప్రతిధ్వనించింది. ఆయన వ్యాఖ్యలు ఒక రాజకీయ విమర్శగా మాత్రమే కాకుండా ప్రభుత్వ బాధ్యతను ప్రశ్నించే గంభీర స్వరంగా అనిపించాయి. మంగంపేట బైరెటీస్ వంటి అరుదైన ఖనిజాన్ని తక్కువ ధరలకు ప్రైవేట్ కంపెనీలకు కేటాయించడం వల్ల ప్రభుత్వానికి భారీ నష్టం జరుగుతోందని, ఇది వ్యవస్థీకృత దోపిడీకి ఆర్ సంకేతమని పేర్కొన్నారు.

**"ఏపీఎండీసీ పరిరక్షణ పోరాట కమిటీ" ఏర్పాటు**

ఈ సమావేశం ప్రత్యేకత ఏంటంటే ఇది కేవలం కార్మిక సంఘాల గళం మాత్రమే కాదు. మిల్లు యజమానులు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, వాటాదారులు అంతా కలిసి ఒకే వేదికపై చేరి ఒకే తీర్మానం చేశారు. ఇది సాధారణంగా కనిపించని సంఘటన. ప్రజా సంపద విషయంలో విభిన్న వర్గాలు ఒకే అభిప్రాయానికి రావడం, సమస్య తీవ్రతను స్పష్టంగా తెలియజేస్తోంది. ఈ నేపథ్యంలో "ఏపీ ఎండిసీ పరిరక్షణ పోరాట కమిటీ" ఏర్పాటు చేయడం ఒక వ్యూహాత్మక అడుగు. సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళిని కన్వీనర్‌గా ఎన్నుకోవడం ద్వారా ఉద్యమానికి ఒక స్పష్టమైన నాయకత్వం ఇచ్చారు. ఇది కేవలం కమిటీ కాదు, రాబోయే పోరాటాలకు కేంద్ర బిందువుగా మారే అవకాశం ఉంది.

**బల్క్ టెండరు రద్దు చేయాలి**

సమావేశంలో మరో ముఖ్య అంశం ఏంటంటే ప్రైవేట్ ఎక్స్ప్లోర్ట్ కంపెనీకి ఇచ్చిన 60 లక్షల బల్క్ టెండర్‌పై తీవ్ర అభ్యంతరం చెప్పడం. ఇది మార్కెట్ రేట్లకు విరుద్ధంగా ఉందని, ప్రభుత్వానికి నష్టం కలిగించే విధంగా ఉందని నేతలు ఆరోపించారు. ఈ టెండర్ రద్దు చేయాలని డిమాండ్ చేయడం, గనుల వ్యవహారాల్లో పారదర్శకత లేకపోవడాన్ని బహిర్గతం చేస్తోంది.

కార్మికుల సమస్యలు కూడా ఈ చర్చలో కేంద్రంగా నిలిచాయి. ఏపీఎండీసీ పరిధిలో పనిచేస్తున్న కార్మికులకు పర్మినెంట్ హోదా ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలు పరిష్కారం కాకపోతే దశలవారీగా ఉద్యమాలు చేపట్టాలని, అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహించేందుకు సిద్ధమని స్పష్టం చేశారు. అంటే, మంగంపేట బైరెటీస్ ఇప్పుడు ఒక ప్రాంతీయ సమస్య కాదు, అది రాష్ట్ర స్థాయి రాజకీయ–ఆర్థిక అజెండాగా మారబోతోంది.

# టిడిపి జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ను కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన మోహన్ రెడ్డి





సిద్ధవటం( ప్రజా సీమ) : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉంటూ టిడిపి పార్టీని బలోపేతం చేస్తూ, కష్ట కాలంలో కార్యకర్తలకు మరో ధైర్యం నింపుతూ యువగళం పాదయాత్ర చేసి టిడిపిలో ఒక నవ యువ రక్తాన్ని నింపుతూ అకుంఠిత దీక్షతో అహర్నిశలు అటు పార్టీ కోసం, ప్రభుత్వ పెట్టుబడుల కోసం కృషిచేసి తెదేపా జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నారా లోకేష్ నియమితులవడం పార్టీకి ఎంతో మేలు చేస్తుందని ఇటీవల స్టేట్ కార్యదర్శిగా ప్రమాణ స్వీకారం చేసిన సిద్ధవటం మండల సీనియర్ టిడిపి నాయకులు శనివారపు మోహన్ రెడ్డి ఈ సందర్భంగా వారిని కలిసి కరచాలనంతో శుభాకాంక్షలు తెలియజేసినారు. ఇటువంటి అనితర సాధ్యునితో నాయకత్వం పంచుకోవడం ఆయన ఆదేశాలతో పార్టీకి పనిచేయడం ఎంతో సంతోషకరంగా భావిస్తున్నామని అదేవిధంగా తనకు తెదేపా రాష్ట్ర కార్యదర్శిగా పదవి బాధ్యతలు అప్పగించినందుకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేశారు. జాతీయ అధ్యక్షులు మరియు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గార్ల నాయకత్వంలో పార్టీ అభ్యున్నతి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేయగలనని ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిలా ఉండగలనని ఈ సందర్భంగా వారు అన్నారు. కష్టపడే కార్యకర్తను గుర్తించి వారు తగిన న్యాయాన్ని ఇచ్చే పదవిని కట్టబెట్టడం టిడిపి కార్యకర్తల పార్టీ అనే పేరును తూచా తప్పకుండా నిలబెట్టుకునేలా ఎన్నో కొత్త ప్రణాళికలను రూపొందిస్తూ మై టిడిపి యాప్ ప్రమోట్ చేయడం వంటి కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజలకు పార్టీని చేరువ అయ్యేవిధంగా రోజురోజుకు వినూత్నంగా కార్యక్రమాలను రూపొందిస్తూ ప్రజల ఇబ్బందులను గుర్తిస్తూ అవినీతి అక్రమాలకు పాల్పడకుండా ప్రజాసేవలో జీవితాన్ని అంకితం చేయడం ఒక్క టీడీపీ పార్టీ కార్యకర్తకే సాధ్యం అవుతుందని దీనిలో ఎటువంటి సంకోచంలేదని గ్రామస్థాయి నుంచి మండల స్థాయికి మండల స్థాయి నుంచి రాష్ట్ర టిడిపి క్యాడర్లోకి చేరిన మోహన్ రెడ్డి తెలిపారు. తన వలనే మిగతా కష్టపడే నాయకులందరినీ పార్టీ గుర్తిస్తుందని పార్టీ కోసం అచించలమైన దీక్షతో ప్రతి ఒక్కరూ కష్టపడి ప్రజల మన్ననలు పొంది రాబోయే ఎలక్షన్లలో పార్టీ ప్రతిష్టను పెంచే విధంగా ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. పార్టీ బాగుంటే మనం బాగుంటాం మనం బాగుంటే రాష్ట్రం బాగుంటుందనే కనీస ధర్మాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుపెట్టుకొని కలిసిమెలిసి పనిచేసే పార్టీకి ప్రభుత్వానికి చెడ్డ పేరు లేకుండా మన ప్రియతమ దివంగత నేత విశ్వవిఖ్యాత నట సార్వభౌమ శ్రీ నందమూరి తారక రామారావు గారి ఆశయ సాధనకు మన జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి విజన్ 2047కు అనుగుణంగా,యువ నాయకుడు కార్యకర్తల ఆశాదీపం జాతీయ కా కార్యనిర్వహక అధ్యక్షులు శ్రీ నారా లోకేష్ గారి యువనాయకత్వంలో ప్రతి టిడిపి నాయకుడు, కార్యకర్త ఒక సైనికుడులా మెలిగి ఎన్నికలు ఎప్పుడు ఏ విధంగా వచ్చిన ప్రతి బూతు అఖండ మెజారిటీతో సాధించే విధంగా పనిచేయాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి శనివారపు మోహన్ రెడ్డి కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.

# బాధిత మహిళలకు అండగా కూటమి ప్రభుత్వం

- బాధితురాలు మంత్రి లోకేష్ చొరవతో సురక్షితంగా స్వదేశానికి
- కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన బాధిత కుటుంబం.
- మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు





రాజంపేట ,(ప్రజాసీమ) : జీవనోపాధి నిమిత్తం కువైట్ వెళ్లిన ఏజెంట్ మోసం కారణంగా పరదేశంలో అష్ట కష్టాలు ఎదుర్కొన్న రాజంపేట మండలం పులపుత్తూరు గ్రామానికి చెందిన లక్ష్మీదేవి అనే మహిళను నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు గారు సురక్షితంగా సోమవారం స్వదేశానికి రప్పించారు. ఈ సందర్భంగా బాధిత మహిళతో కలిసి సోమవారం నాడు నియోజకవర్గ పార్టీ కార్యాలయం నందు ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి మాట్లాడుతూ లక్ష్మీదేవి సోదరుడు లక్ష్మీ నరసయ్య పరాయి దేశంలో తన సోదరి ఎదుర్కొంటున్న కష్టాలు గురించి తన దృష్టికి తీసుకురాగానే సంబంధిత వివరాలు మంత్రి నారా లోకేష్ బాబుకు చేరవేయడంతో వెంటనే స్పందించిన ఆయన ఇండియన్ ఎంబసితో చర్చలు జరిపి మహిళను సురక్షితంగా స్వదేశానికి తీసుకురావడం జరిగిందని తెలియజేశారు. అదేవిధంగా ఆయన మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మహిళలకు అండగా నిలుస్తుందనడానికీ ఇది గొప్ప నిదర్శనం అని జగన్ మోహన్ రాజు తెలియజేశారు. అంతేకాకుండా గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా రాజంపేట ప్రాంతం అభివృద్ధిలో వెనకబడి ఉపాధి కోసం పొట్ట చేత పట్టుకుని గల్ఫ్ ప్రాంతాలకు వలసలు పోతున్నారని,కూటమి ప్రభుత్వంలో ఈ వలసల నివారణకు కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని ఆయన వివరించారు. ఇటీవల ఒంటిమిట్ట బ్రహ్మోత్సవాలకు విచ్చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు రాజంపేట అభివృద్ధికి స్పష్టమైన సంకేతాలు ఇచ్చారని,అనతి కాలంలోనే ఈ ప్రాంతంలో ఉపాధి మార్గాలు అందుబాటులోకి రానున్నట్లు తెలియజేశారు. అదేవిధంగా కూటమి ప్రభుత్వంలో పూర్తిగా ఉపాధి వలసలు నివారించనున్నట్లు తెలియజేశారు. అంతకుముందు బాధితురాలు లక్ష్మీదేవి గారు మాట్లాడుతూ నియోజకవర్గ ఇన్చార్జి చమర్తి జగన్ మోహన్ రాజు , ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రి నారా లోకేష్ గార్లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గన్నె సుబ్బ నరసయ్య నాయుడు, పట్టణ అధ్యక్షులు దగ్గుపాటి సుబ్రహ్మణ్యం నాయుడు , ఒంటిమిట్ట జడ్పిటిసి ముద్దుకృష్ణారెడ్డి , మండల పార్టీ అధ్యక్షులు రవికుమార్ నాయుడు , ఒంటిమిట్ట మండల ప్రధాన కార్యదర్శి ఆలూరు వెంకటసుబ్బయ్య, సీనియర్ నాయకులు దాసరి కళాధర్, మాజీ మండల అధ్యక్షుడు కొవ్వూరు సుబ్రహ్మణ్యం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# మోదీ దార్శనికతపై ప్రజల విశ్వాసం పెరుగుతోంది

క్షేత్రస్థాయిలో ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే విధంగా అమలవుతోందని సీఎం కొనియాడారు. అభివృద్ధి ఫలాలు ప్రతివర్గానికీ అందేలా ప్రధాని మోదీ చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ఈ ఎన్నికల ఫలితాలు ఎన్డీఏ కూటమిని మరింత ఐక్యంగా, బలంగా మారుస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. దేశ అభివృద్ధి కోసం కేంద్రం, రాష్ట్రాల మధ్య సమన్వయం మరింత పెరుగుతోందని పేర్కొన్నారు.

# ఉజ్వల భవిష్యత్తుకు ఊపిరి పోసే.. మన సంక్షేమ హాస్టళ్లు!

-ప్రకాశం, మార్కాపురం జిల్లాల విద్యార్థులకు సువర్ణావకాశం

-ప్రభుత్వ సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో ప్రవేశాలు ప్రారంభం

ఒంగోలు, మే 4 : ప్రకాశం మరియు మార్కాపురం జిల్లాల్లోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ హాస్టళ్లు నేడు విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బలమైన పునాదులు వేస్తున్నాయి. పేద విద్యార్థుల కలలకు కార్పొరేట్ స్థాయి వసతుల దన్నునిస్తూ, వీటిని కేవలం వసతి కేంద్రాలుగానే కాకుండా ప్రతిభను వెలికితీసే 'ప్రగతి నిలయాలు ' గా తీర్చిదిద్దామని సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ.ఎన్. లక్ష్మా నాయక్ తెలిపారు. వీటిల్లోకి ప్రవేశాలను ఆహ్వానిస్తున్నట్లు ఆయన తెలిపారు. చదువుకు పేదరికం అడ్డు కాకూడదని, ప్రభుత్వ వసతులతో ఉన్నతమైన లక్ష్యాన్ని చేరుకోవాలని విద్యార్థులకు లక్ష్మానాయక్ పిలుపునిచ్చారు.

**అత్యుత్తమ ఉత్తీర్ణత**

సాంఘిక సంక్షేమ హాస్టల్ విద్యార్థులు ఈ ఏడాది పదవ తరగతి ఫలితాల్లో సాధించిన అద్భుత ప్రగతే వీటిల్లోని విద్యా ప్రమాణాలకు నిదర్శనం. మొత్తం 936 మంది హాజరుకాగా 88% మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. జిల్లాల్లోని 23 హాస్టళ్లు 100% ఉత్తీర్ణత సాధించాయి. అత్యధికంగా 583 మార్కులతో ప్రభంజనం. తాజా ఫలితాలలో 550 పైగా మార్కులు 58 మందికి, 500-549 మధ్య 137 మందికి లభించాయి. ఏకంగా 772 మంది విద్యార్థులు ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించారు.

**కార్పొరేట్ స్థాయి సౌకర్యాలు**

వసతులు:నవీకరించబడిన భవనాలు, =ూ ప్లాంట్ల ద్వారా శుభ్రమైన త్రాగునీరు మరియు సిసి (జజుఎ) కెమెరాల నిఘాలో పూర్తి భద్రత.

పౌష్టికాహారం: వారానికి మూడు సార్లు చికెన్, ఆరు రోజులు గుడ్లు, పండ్లు, చిక్కీలు మరియు రాగి జావతో కూడిన బలవర్ధకమైన ఆహారం.

ఉచిత సామాగ్రి: బెడ్ షీట్లు, ట్రంక్ బాక్సులు, నోట్ బుక్స్, స్వెటర్లు, టవల్స్, ప్లేట్ మరియు గ్లాస్ ఉచితంగా అందజేయబడతాయి. స్టడీ మెటీరియల్ : 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేకంగా ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్ పంపిణీ చేయబడుతుంది.

# మాచుపల్లిలో రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న టిడిపి రాష్ట్ర కార్యదర్శి

## - శనివారపు మోహన్ రెడ్డి



సిద్ధవటం( ప్రజా సీమ) : సిద్ధవటం మండలం మాచపల్లె గ్రామంలో వెలసిన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లిని ఆదివారం మధ్యాహ్నం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి శనివారం మోహన్ రెడ్డి దర్శించుకోవడం జరిగిందని తెలియజేశారు ఈ సందర్భంగా మోహన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చల్లగా ఉండాలని ఆరేణుక ఎల్లమ్మ తల్లి దీవెనలు రాష్ట్ర ప్రభుత్వంపై ఉండాలని ఆయన అర్చనలు అభిషేకాలు చేయించారు అనంతరం ఆలయ పూజారి తీర్థ ప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో సిద్ధవటం సింగల్ విండో అధ్యక్షులు దారపునేని దశరథ రామానాయుడు, శ్రీ నిత్య పూజ దేవస్థానం చైర్మన్ జంగిటి రాజేంద్రప్రసాద్ యాదవ్, రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహణ కార్యదర్శి, కాడే శ్రీనివాసులు నాయుడు, టిడిపి యువ నాయకులు, తుర్ర ప్రతాప్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు

# తమిళనాట మరోమారు సినీ ప్రభంజనం

చెన్నై, మే 4 : తమిళనాట మామూలు నటుడిగా కనిపించిన వ్యక్తి.. నేడు కోట్ల మంది గొంతుకగా మారి రాజకీయ రంగంలో పెను సంచలనం సృష్టించాడు. అభిమానుల గుండెల్లో 'దళపతి'గా ముద్ర వేసుకున్న జోసెఫ్ విజయ్.. ఇప్పుడు 'తమిళగ వెట్రి కళగం'(టీవీకే) జన నాయకుడిగా తన కొత్త అధ్యాయాన్ని మొదలుపెట్టేందుకు సిద్ధమయ్యారు. రీల్ లైఫ్ హీరో నుంచి రియల్ లైఫ్లో రాజకీయ నాయకుడిగా ఎంట్రీలోనే ప్రభంజనం సృష్టించారు విజయ్. గతంలో ఎంజిఆర్, జయలిత తరవాత ఇప్పుడు విజయ్ ఆ దిశగా ప్రయాణం మొదలయ్యిందనే చెప్పాలి. రాజకీయాల్లోకి రావాలని రజనీకాంత్ అనుకుని వెనకడుగు వేశారు. కమలహాసన్కు కలిసి రాలేదు. 1974 జూన్ 24న విజయ్ జన్మించారు. తల్లి శోభ గాయని, తండ్రి ఎస్ఏ చంద్రశేఖర్ దర్శకుడు. తొలినాళ్లలో కనీసం బాత్రూమ్ కూడా లేని చిన్న గదిలో విజయ్ తల్లిదండ్రులు నివాసం ఉండేవారు. అతడికి ఏడేళ్లు వచ్చేవరకు ఆర్థికంగా సతమతమవుతూనే ఉండేది ఆ కుటుంబం. ఆ తర్వాతే విజయ్ తల్లిదండ్రులు విజయ్కాంత్తో 'చట్టం ఒరు ఇరుట్టరై' తీశారు. ఈ సినిమా సూపర్ హిట్ అయింది. దీంతో వీరు ఆర్థికంగా స్థిరపడ్డారు. విజయ్ చిన్నప్పుడు చాలా అల్లరి చేసేవాడు. ఎప్పుడూ నవ్వుతూ, అందరినీ ఆట పట్టించేవాడు. కానీ, ఆయన సోదరి మరణం విజయ్ జీవితాన్ని మార్చేసింది. తన చెల్లి విద్య అంటే విజయ్కు ప్రాణం. ఆమె చనిపోయిన తర్వాత విజయ్ ఒక్కసారిగా నిశ్శబ్దంగా మారిపోయారు. నేటికీ ఆయన తెరపై అంత ఎనర్జీతో కనిపిస్తున్నా.. బయట మాత్రం చాలా మితభాషిగా ఉండటానికి ఆనాటి విషాదమే కారణమని విజయ్ తండ్రి చంద్రశేఖర్ చెబుతుంటారు. చిన్నప్పటి నుంచి తండ్రిని చూసిన విజయ్ దృష్టి సినిమాల వైపు మళ్లింది. కానీ, 'మీవాడు హీరో ఏంటండీ, అసలు నటుడిగానే పనికిరాడు... బండమొహం వాడిది!' అంటూ ఎవరూ అవకాశాలు ఇవ్వలేదు. దీంతో రూ.60లక్షలు అప్పు చేసి విజయ్ తండ్రే దర్శకుడిగా ఆయనతో సినిమా తీశారు. అలా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చారు. ఎన్నో ఆశలతో సినీ రంగంలోకి ఎంట్రీ ఇచ్చిన విజయ్కు తొలి ప్రయత్నంలో నిరాశే ఎదురైంది. తొలి సినిమా 'నాళయ తీర్పు' ఫ్లాప్. రెండు నెలలు కనీసం ఫ్రెండ్స్ను కలవడానికి కూడా విజయ్ బయటకు వెళ్లలేదు. చివరకు ఆ స్నేహితులే విజయ్కు అండగా నిలబడ్డారు. ఆయనలో ధైర్యం నింపారు.తనను తాను నిరూపించుకోవాలనుకున్న విజయ్.. డ్యాన్స్ పైన కసరత్తు మొదలుపెట్టాడు. కరాటే నేర్చుకున్నాడు. పగలూ, రాత్రీ ఇంకే ధ్యాసా లేకుండా సాధన చేశాడు. ఆ తర్వాత సరికొత్త విజయ్గా 'రసిగన్' అనే సినిమా చేశాడు. 1994లో విడుదలైన ఈ సినిమా బ్లాక్బస్టర్గా నిలిచింది. ఒకప్పుడు విమర్శించినవాళ్లే.. శెభాష్ అంటూ మెచ్చుకున్నారు. 1990 చివర్లో, 2000 ప్రారంభంలో విజయ్ సినీరంగాన్ని శాసించారు. 'ఖుషి', 'గిల్లి' వంటి సినిమాలతో సూపర్ హిట్లు అందుకున్నారు. అప్పుడే అందరూ విజయ్ను 'ఇళయ దళపతి' అని పిలవడం ప్రారంభించారు. అనతికాలంలోనే ఆ పేరు దళపతిగా మారింది. విజయ్ నటించిన 'అదిరింది', 'సర్కార్', 'విజిల్', 'మాస్టర్' వంటి సినిమాలు ఆయన్ని ప్రేక్షకులకు మరింతగా చేరువ చేశాయి. ప్రేక్షకుల అభిమానం సొంతం చేసుకున్న విజయ్.. వారికి సేవ చేయాలని రాజకీయ రంగంలోకి ప్రవేశించారు. 2024 ఫిబ్రవరి 2న 'తమిళగ వెట్రి కజగం' స్థాపించారు. ఈ పార్టీ ప్రారంభించాక 'లియో' ఆడియో రిలీజ్లో విజయ్ చేసిన వ్యాఖ్యలు ఆయనకు అభిమానులంటే ఎంత ప్రేమో తెలియజేశాయి. 'నాపై ఇంత అభిమానం చూపుతున్న మీకు ఏదైనా తప్పకుండా చేయాలనుంది. చేస్తా. మీ కాలికి చెప్పులా ఉండటానికి కూడా వెనకాడను. ఇప్పుడేం జరిగినా పట్టించుకోకుండా అందరూ ఓపికగా ఉండండి. విజయాన్ని అందుకోవచ్చు' అన్నారు. నాడు చెప్పినట్లు గానే నేడు విజయాన్ని అందుకున్నారు.

# 9 నుండి భీమిలిలో సాఫ్ట్ బాల్ క్రీడా పండుగ

**- అట్టహాసంగా ప్రారంభం కానున్న ఇంటర్ జోనల్ సాఫ్ట్ బాల్ టోర్నమెంట్**

**- ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్న ఏపీ సాఫ్ట్ బాల్ అసోసియేషన్,,,**


Invitation
11 th Inter Zonal Senior National Softball Championship - 2026 - 27
Men & Women
Date : 09 - 05 -2026 to 11-05-2026
Venue : Football Play Ground, Bheemunipatnam, Visakhapatnam A.P.
Inauguration : 09-05-2026 - 4 pm
Chief Guest
Sri Ganta Srinivasa Rao Garu, M.L.A., Bheemili
Hon'ble Guest's
Sri Koona Ravi Kumar Garu, PUC Chairman, M.L.A., Amadalavalasa
Sri Animini Ravi Naidu Garu, Chairman, Sports Authority of A.P.
Special Guest's
Sri Dr. Praveen Anorkar Garu, Secretary, Softball Association of India
Sri D. SUDHAKAR YADAV Chairman, Softball Association of A.P.
Sri K. Rohan Kumar Garu, Sub - Registrar, Pedda Gantyada
Sri Sura Srinivasa Rao Garu, Secretary, Softball Association A.P.
Sri K. Shobhan Babu Garu, Joint Secretary, Softball Association of India




ఏపీ బ్యూరో (ప్రజా సీమ) ఈనెల తొమ్మిదవ తేదీ నుండి 11వ తేదీ వరకు విశాఖపట్నం జిల్లా భీమునిపట్నం(భీమిలి)లో 11వ సాఫ్ట్బాల్ ఇంటర్ జోనల్ ఛాంపియన్ షిప్ పోటీలు అట్టహాసంగా ప్రారంభం కానున్నాయి. ఇంటర్ జోనల్ ఛాంపియన్ షిప్ పోటీలలో ఈస్ట్ , వెస్ట్,నార్త్,సౌత్ మెన్ అండ్ ఉమెన్ విభాగాలలో తలపడనున్నాయి. ఈ సాఫ్ట్ బాల్ క్రీడా సంబరానికి సంబంధించి ఏపీ సాఫ్ట్బాల్ అసోసియేషన్ ప్రతినిధులు ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తూ ఈ క్రీడా సంబరంలో పాల్గొనే ప్రతి ఒక్కరికి ఎటువంటి లోటు లేకుండా చూసేలా ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. విశాఖ జిల్లాలోని భీముని పట్నం లో ఫుట్ బాల్ గ్రౌండ్లో మూడు రోజులు పాటు జరగనున్న ఈ సాఫ్ట్ బాల్ ఇంటర్ జోనల్ చాంపియన్షిప్ ను ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఏపీ సాఫ్ట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు కూన రవికుమార్, చైర్మన్ డి. సుధాకర్ యాదవ్, సెక్రటరీ సుర శ్రీనివాసరావు లతో పాటు గా విశాఖ జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ తో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రతి సాఫ్ట్బాల్ క్రీడాకారుడు, అసోసియేషన్ ఈ వేడుకను విజయవంతం చేసేందుకు కృషి చేయాలని నిర్వాహకులు తెలియజేశారు.

**హాజరుకానున్న ప్రముఖులు,,**

మూడు రోజులు పాటు భీమిలిలో జరిగే సాఫ్ట్ బాల్ క్రీడా సంబరానికి ప్రముఖులు హాజరుకానున్నారు. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, శాప్ చైర్మన్ అనిమి రవి నాయుడు తో పాటుగా ఇండియన్ సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ప్రతినిధులు, ఏపీ సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ప్రతినిధులు, పలువురు నాయకులు, అధికారులు తో పాటు దేశవ్యాప్తంగా ఉన్న వివిధ రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులు హాజరవుతున్న పరిస్థితుల్లో ఏపీ సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఈ క్రీడా సంబరాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేస్తున్నారు.

**సాఫ్ట్ బాల్ క్రీడా సంబరాన్ని విజయవంతం చేద్దాం; స్టేట్ కన్వీనర్ ఎం.వి. రమణ**

విశాఖ జిల్లా భీమిలిలో 9వ తేదీ నుండి జరిగే ఇంటర్ జోనల్ ఛాంపియన్షిప్ సాఫ్ట్ బాల్ క్రీడా సంబరాన్ని ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని స్టేట్ కన్వీనర్ ఎం వి రమణ కోరారు. ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ టోర్నమెంట్ కి ప్రతి ఒక్కరూ సహకరించాలని, శాప్ అధికారులతో పాటు, క్రీడా ప్రేమికులు కూడా సంపూర్ణ సహకారంతో ఏపీ సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ క్రీడా వేడుకను ఎటువంటి ఇబ్బందులు లేకుండా అందరూ మెచ్చేలా విజయవంతం చేద్దామని ఆయన సూచించారు.

**థింక్ డిఫరెంట్,, ప్లే స్మార్ట్,,**

థింక్ డిఫరెంట్ ప్లే స్మార్ట్ అనే మాటకి సాఫ్ట్ బాల్ ఆట అచ్చు గుద్దినట్లు సరిపోతుంది. చూడడానికి క్రికెట్ లాగా సులభంగానే అనిపిస్తున్న రూల్స్ చూస్తే దిమ్మ తిరిగి మైండ్ బ్లాక్ అవుతుంది. అందుకే సాఫ్ట్బాల్ క్రీడ చాలా మందికి తెలియకపోయినా ఒక్కసారి ఈ క్రీడ గురించి తెలుసుకుంటే మాత్రం వదిలిపెట్టే ప్రసక్తే ఉండదు. చాలామంది క్రీడాకారులు ఈ క్రీడను ఎంచుకొని ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి నేడు వ్యాయామ ఉపాధ్యాయులుగా, ఇతర ప్రభుత్వ రంగాలలో పనిచేస్తుండడం గమనార్హం . ప్రస్తుతం ఏపీ సాఫ్ట్ బాల్ అన్ని ఆటుపోట్లను ఎదుర్కొని నేడు సరికొత్తగా, మరో చరిత్ర సృష్టించేలా, క్రీడాకారులకు భవిష్యత్తు అందించేలా దేశంలోనే ఆంధ్ర రాష్ట్రంలో ఈ క్రీడను విస్తరించేలా చేసేందుకు వేస్తున్న తొలి అడుగు ఈ ఇంటర్ జోనల్ చాంపియన్షిప్ ను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు తమ వంతు సహకారం అందించాలని అసోసియేషన్ ప్రతినిధులు విన్నవించుకుంటున్నారు. మరి 9వ తేదీ నుండి 11వ తేదీ వరకు భీమిలిలో జరిగే ఈ క్రీడా సంబరాన్ని చూసి ప్రతి ఒక్కరు ఆస్వాదించాలని, సాఫ్ట్బాల్ క్రీడా ప్రేమికుల తో పాటు అన్ని క్రీడల క్రీడాకారులకు ఇదే మా ఆహ్వానం అంటూ సాఫ్ట్బాల్ అసోసియేషన్ తరపున ఆహ్వానం పలుకుతున్నారు.





# ప్రతి ఇంటికి టిడిపి- ప్రతి గడపకి చమర్తి


**- వీధి బాటలో పరిష్కార మార్గాలు - మున్సిపాలిటీలో సమస్యల పరిష్కారానికి కృషి - టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు**

రాజంపేట,(ప్రజా సీమ) : ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందాయని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు. సోమవారం నాడు రాజంపేట పట్టణం నందు పర్యటిస్తూ " ఇంటింటికి తెలుగుదేశం పార్టీ " కార్యక్రమంలో భాగంగా పార్టీ ముఖ్య నాయకులతో కలిసి 8,9 వార్డుల నందు చమర్తి జగన్ మోహన్ రాజు పర్యటించారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్లి ఆప్యాయంగా పలకరిస్తూ,సంక్షేమం మరియు అభివృద్ధిని జగన్ మోహన్ రాజు వివరించారు. అంతేకాకుండా మహిళలు, వృద్ధులు ,విద్యార్థులతో మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని చమర్తి జగన్ మోహన్ రాజు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఆయన మాట్లాడుతూ పేద కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. అంతకుముందు వార్డు పర్యటనలో భాగంగా వార్డు ప్రజలు డ్రైనేజ్ , కరెంట్ పోల్స్ , రేషన్ కార్డ్స్, పెన్షన్స్ , నూతన ఇండ్ల నిర్మాణం వంటి సమస్యలు వారి దృష్టికి తీసుకురాగా సంబంధిత అధికారులకు పలు ఆదేశాలు జారీ చేసి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మాజీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సి సుధాకర్, పట్టణ అధ్యక్షులు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు ,మండల పార్టీ అధ్యక్షులు రవికుమార్ నాయుడు,పట్టణ ప్రధాన కార్యదర్శి అడపాల శ్రీనివాసులు,మాజీ పట్టణ అధ్యక్షులు సంజీవరావు ,మాజీ రాష్ట్ర కార్యదర్శి ఇడిమడకల కుమార్ , కౌన్సిలర్ మనుబోలు వెంకటసుబ్బయ్య, మాజీ కౌన్సిలర్లు మనుబోలు వెంకటేశ్వర్లు , పార్లమెంట్ కార్యాలయ కార్యదర్శి ఎస్కే కరీం, ప్రముఖ డాక్టర్ నవీన్ కుమార్ , బూత్ కన్వీనర్లు అంజిబాబు ఆచారి , ఎద్దులపల్లి బాలాజీ నాయుడు, మన్నూరు పీర్ భాష , సాతపల్లె జడ శివకుమార్, యూనిట్ ఇన్చార్జ్ మహమ్మద్ అలీ, నాగ ముని ఆచారి , శంకరాచారి, వంశీ సొసైటీ డైరెక్టర్ పరశురాం నాయుడు , సిద్ధిక్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గాలివాన బీభత్సానికీ అరటి పంట నేలపాలు

**- కోతకు వచ్చే సమయంలో విరుచుకుపడ్డ గాలివాన**

**- లక్షల్లో పంట నష్టం, ప్రభుత్వం ఆదుకోవాలని రైతు వేడుకోలు**



వేంపల్లె నేటి పత్రిక ప్రజాసీమ: ఆదివారం రాత్రి ఆకాలంగ వచ్చిన గాలివాన భీభత్సానికీ అరటి పంట పూర్తిగా నేలమట్టమైన ఘటన మండలంలోని అయ్యవారిపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. ఆ గ్రామానికి చెందిన రైతు కె.చంద్రమోహన్ రెడ్డి సాగుచేసిన మూడు ఎకరాల అరటి తోట పూర్తిగా ధ్వంసమైంది. సుమారు 800 చెట్లు నేలమట్టమయ్యాయి. పంట కోతకు వచ్చే సమయంలో అమ్ముకుంటే నాలుగు రాళ్లు వస్తాయని ఆశించిన తరుణంలో ఆకాల వర్షం రైతు ఆశలను అడియాశలు చేసింది. అప్పులు చేసి సాగు చేసిన పంట కళ్ల ముందే నాశనం కావడంతో రైతు చంద్రమోహన్ రెడ్డి కన్నీరు మున్నీరుగా ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి క్షేత్రస్థాయిలో పరిశీలించి, తమకు తగిన నష్టపరిహారం అందించాలని, ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

# జయహో మోడీ

**- మూడు రాష్ట్రాలలో కాషాయం రెపరప - రాజంపేటలో అంబరాన్నంటిన సంబరాలు - బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు ఆధ్వర్యంలో సంబరాలు - భారీ ర్యాలీ, మిఠాయిలు పంచుకున్న కాషాయదళం**

**-సమర్థవంత పాలనకు పట్టం**




రాజంపేట(ప్రజా సీమ) సోమవారం ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలలో మూడు రాష్ట్రాలలో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించడం పట్ల రాజంపేటలో సంబరాలు అంబరాన్ని అంటాయి. పశ్చిమ బెంగాల్లో మమతా బెనర్జీని మట్టి కరిపించి, అస్సాంలో ప్రజల ఆశీస్సులతో వరుసగా మూడవసారి విజయ దుందుభి మోగించి, కేంద్ర పాలిత ప్రాంతం పుదుచ్చేరిలో మరో సారి జెండా ఎగరవేసిన భారతీయ జనతా పార్టీకి మద్దతుగా నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకొని వేడుకలు నిర్వహించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భం గా బిజెపి నాయకులు మాట్లాడుతూ దేశంలో ధర్మ పరిపాలనకు ఎదురులేదని, దేశం కంటే అధికారమే ముఖ్యం అనుకుని పక్క దేశ వారికి మద్దతు ఇచ్చే ఏ పార్టీ నీ అయినా బిజెపి మట్టి కరిపిస్తుందని, ప్రతిపక్ష పార్టీల కపట నాటకాలకు లొంగడానికి అక్కడ ఉన్నది నరేంద్ర మోడీ, అమిత్ షా లకు తోడు యోగి ఆదిత్యానాథ్ త్రిశూల వ్యూహాలు అమలవుతున్నాయని, భారతదేశం పూర్తిగా కాషాయమయం కాబోతుందని, అన్ని వర్గాలకు మతాలకు సంక్షేమాన్ని అందిస్తూ, దేశాన్ని అభివృద్ధి పథంలో నడుపుతూ దేశ వ్యతిరేకులకు గుణపాఠం చెప్పడమే భారతీయ జనతా పార్టీ విధి విధానమని ఆయన తెలియజేశారు. దేశాన్ని ప్రేమించే ప్రతి భారతీయునికి బిజెపి పార్టీ అండగా ఉంటుందని, దేశద్రోహులకు ప్రజలే బుద్ధి చెబుతారని, బెంగాల్లో మరోసారి మమతా ఓటమి ఆ విషయాన్ని నిరూపించిందని వారు తెలియజేశారు. నరేంద్రుని పాలనలో ప్రపంచంలోనే భారతదేశం పెద్దన్న పాత్ర పోషిస్తున్నదనీ మరి అలాంటి పెద్దన్నతో చిల్లర రాజకీయాలు చేసే పార్టీలు సరితూగగలవా అని వారు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు చమర్తి మహేష్ రాజు,జిల్లా కార్యదర్శి కృష్ణ యాదవ్, జిల్లా కార్యదర్శి నరేందర్ రాజు, స్టేట్ కౌన్సిల్ మెంబర్ పోతుకుంట నాగేశ్వరరావు, స్టేట్ లీగల్ సెల్ కమిటీ మెంబర్ ధీరజ్, కౌన్సిలర్ రాఘవ, ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆదినారాయణ, జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు సురేష్ రాజు ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిజెపి విజయంపై శ్రేణులు హర్షం

**- బాణాసంచా పేల్చి, స్వీట్లు పంపిణీ**



వేంపల్లె నేటి పత్రిక ప్రజాసీమ: మూడు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల్లో బిజెపి విజయం సాధించడంపై వేంపల్లెకీ చెందిన ఆ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. స్థానిక నాల్గు రోడ్ల కూడలి వద్ద బాణాసంచా పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ వికసిత భారత్ లక్ష్యంగా పని చేస్తున్నారని, పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి ప్రజలు బిజెపికీ పట్టం కట్టారన్నారు. దేశాన్ని విశ్వ గురువుగా మోడీ చేస్తున్న కృషి అనితరమైందన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం దేశవ్యాప్తంగా అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలే విజయానికి కారణమన్నారు. మూడు దఫాలుగా అధికారంలో ఉన్న మమతా బెనర్జీని కాదని ప్రజలు ఐకమత్యంతో బిజెపిని స్వాగతం పలికారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు లక్ష్మిరెడ్డి, రామచంద్రారెడ్డి, పుష్పలత, జనసేన నాయకులు హరీష్, రవిశంకర్, నాగ, దశరథ, విజయ్, రవి తదితరులు పాల్గొన్నారు.

# మాచుపల్లిలో ఘనంగా వసంతోత్సవ కార్యక్రమం





సిద్ధవటం (ప్రజా సీమ) : మండలంలోని మాచుపల్లి గ్రామంలో వెలిసిన శ్రీ రేణుక ఎల్లమ్మ తిరుణాల మహోత్సవ కార్యక్రమం సందర్భంగా సోమవారం మాచుపల్లి గ్రామంలో వసంతోత్సవ కార్యక్రమంలో భాగంగా అమ్మవారి మూల విరాట్ విగ్రహాన్ని గ్రామోత్సవం నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు రాజు మాట్లాడుతూ ఏప్రిల్ 30న మొదలు కొని సోమవారం వసంతోత్సవ కార్యక్రమంతో తిరుణాల ముగింపు జరిగిందని గ్రామ పెద్దలు భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటుచేసి తిరుణాల మహోత్సవం వైభవంగా నిర్వహించారని తెలిపారు మండల ఎస్ ఐ హారిక ఆధ్వర్యంలో పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ఘనంగా ముక్కారూపానంద రెడ్డి జన్మదిన, వివాహ వార్షికోత్సవ వేడుకలు







పుల్లంపేట, (ప్రజాసీమ) :రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మరియు కూడా చైర్మన్ ముక్కారూపానంద రెడ్డి  జన్మదిన మరియు వివాహ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా పుల్లంపేట మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ముక్కావరలక్ష్మమ్మ, రూపానంద రెడ్డి ని గజమాలతో సత్కరించి, పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చి,కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా రూపానంద రెడ్డి మాట్లాడుతూ పుల్లంపేట మీద ప్రత్యేక దృష్టి పెట్టి మండలాన్ని మరింత అభివృద్ధి చేసి తాగునీరు,రోడ్లు, గవర్నమెంట్ భవనాలు, మరియు మౌలికసదుపాయాలను మరింత మెరుగుపరిస్తామని తెలియజేశారు మండల అధ్యక్షుడు కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు మాట్లాడుతూముక్కా రూపానందరెడ్డి దంపతులు ఆయురారోగ్య,సౌభాగ్య, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని వారి యొక్క ఆధ్వర్యంలో పుల్లంపేట మండలమును మరింత అభివృద్ధి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడుఆరె సుధాకర్ నాయుడు,పోలూరు కృష్ణమ నాయుడు,ఎన్ఆర్ఐ కువైట్ బలిజ సంఘం అధ్యక్షులు జిలకర మురళి రాయల్, జనరల్ సెక్రటరీ పోలి జగదీశ్వర్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ ఈశ్వర్ నాయుడు,వెంకటసుబ్బయ్య యాదవ్,రజినీకాంత్ రెడ్డి, నాగరాజు యాదవ్, ఫోలు ప్రేమ కుమార్,చిన్నం శ్రీకాంత్, నూకల వెంకటేష్, నూకల శరణం, చింత గింజల గోపీనాథ్, దిగదారి మురళి,లక్ష్మీకర్ రెడ్డి, ఆదినారాయణరెడ్డి,శంకర్ రెడ్డి, రాజారెడ్డి, పంజిగల వెంకట్  చంద్రమోహన్ రాజు,జి.కే సుబ్బారెడ్డి, అన్నపాల చంద్ర, కర్ణం రాజా నాయుడు, చవనఅంజి,ఓలేటి వెంకట్ మల్లేష్,యద్దలపల్లి పెంచలయ్య,లింగుట్ల రమేష్, లక్ష్మయ్య, కోనంకి నారాయణ, కొండంపల్లిమల్లి,వెలగచర్ల మారుతి, మహేష్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలలో కమల వికాసం

## - మదనపల్లె మిన్నంటిన విజయోత్సవ సంబరాలు





మదనపల్లె (ప్రజా సీమ) : ఐదు రాష్ట్రాల శాసనసభ ఎన్నికల ఫలితాల్లో బిజెపి అఖండ విజయం సాధించడంతో మదనపల్లె పట్టణంలో సోమవారం బిజెపి ఆధ్వర్యంలో విజయోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఐదు రాష్ట్రాల ఓట్ల లెక్కింపులో మూడు రాష్ట్రాల్లో బిజెపి  విజయం సాధించడంతో స్థానిక సొసైటీ కాలనీలో బిజెపి జిల్లా పార్టీ కార్యాలయం వద్ద పార్టీ నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి హాజరైన భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు చల్లపల్లి నరసింహా రెడ్డి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా బిజెపి పార్టీని ప్రజలు ఆదరిస్తున్నారన్నారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా మారిన పశ్చిమ బెంగాల్ ఎన్నికలల్లో బిజెపిని కష్టపడి గెలిపించిన ప్రతి కార్యకర్తకు కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు శ్యాం ప్రసాద్ ముఖర్జీకి నిజమైన ఘన నివాళులు ఈ ఫలితాలతో అర్పించడం జరిగిందని తెలిపారు.రాజంపేట ప్రధాన కార్యదర్శి ఎల్లంపల్లి ప్రశాంత్ మాట్లాడుతూ భవిష్యత్తులో భారతీయ జనతా పార్టీ ఏపీలో కూడా ఒక బలమైన శక్తిగా రూపాంతరం చెందుతుందని తెలిపారు.అలాగే సీనియర్ నాయకులు బర్నేపల్లి రవికుమార్ మాట్లాడుతూ ప్రజలంతా ధర్మం,న్యాయం వైపు నిలబడి బిజెపిని అఖండ మెజార్టీతో గెలిపించినందుకు ఆయా రాష్ట్రాల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాజంపేట ప్రధాన కార్యదర్శి పులి నరేంద్ర కుమార్ రెడ్డి,ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి బండి ఆనంద్,బిజెపి నాయకులు డాక్టర్ అజ్మతుల్లా ఖాన్,జిల్లా ఉపాధ్యక్షులు మోహన్,జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షులు పిల్లస్వామి నాయక్,జెకే వర్మలు పాల్గొన్నారు.

# కక్షపూరిత రాజకీయాలకు తెరతీసిన కూటమి ప్రభుత్వం

## - వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు ఆరోపణలు
## - నిస్సార్ అహమ్మద్ ఆధ్వర్యంలో ఎస్పీకి వినతి





మదనపల్లె (ప్రజా సీమ) : వైఎస్ఆర్సిపి కార్యకర్తలు,నాయకులు, మద్ధతుదారులపై జరుగుతున్న దాడులు కూటమి ప్రభుత్వ దాష్టికానికి పరాకష్ట మదనపల్లె వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి అమరనాథరెడ్డి ఆద్వర్యంలో సోమవారం అన్నమయ్య జిల్లా కేంద్రంలో ఎస్పీ ధీరజ్ కునుబిల్లిని కలసి వినతిపత్రం అందజేశారు. రాయచోటి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దశరథ రామిరెడ్డిపై దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ అన్నమయ్య జిల్లా ఎస్పీకి నాయకులు పిర్యాదు చేశారు. ఈ దాడి ఘటనపై పోలీసులు ఏకపక్షంగా వ్యవహరించడాన్ని వైసీపీ నాయకులు తప్పపట్టారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రా రెడ్డి,రైల్వేకోడూరు మాజీ ఎమ్మెల్యే కోరముట్ల శ్రీనివాసులు,మదనపల్లె నియోజకవర్గం సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్,ఎపిఎండిసి మాజీ చైర్ పర్సన్ షమీమ్ అస్లాంలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మదుతోపాటు పలువురు మాట్లాడుతూ దాడిని ప్రజాస్వామ్యాన్ని ఖునీ చేయడమేనన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైఎస్ఆర్సిపి నాయకులు,కార్యకర్తలపై దాడులు విపరీతంగా పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉండాల్సిన ప్రభుత్వం,ప్రతి పక్షాలపై కక్ష సాధింపుకు పాల్పడటం,రెడ్ బుక్ పాలనకు నిదర్శనమని విమర్శించారు. దాడికి పాల్పడిన వారిని గుర్తించి అరెస్ట్ చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ అంశాన్ని రాష్ట్ర స్థాయిలో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లనున్నట్లు స్పష్టం చేశారు. శాంతిభద్రతల పరిరక్షణ ప్రభుత్వ ప్రాథమిక బాధ్యత అని గుర్తుచేస్తూ,ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికారం శాశ్వతం కాదని,వైఎస్ఆర్సిపి కార్యకర్తలు,నాయకులు ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మునిసిపల్ చైర్మన్ వి.మనుజా రెడ్డి,వి.ఎస్.రెడ్డి,రఘునాథ రెడ్డి,బీరంగి రేవతి,యూనస్,ఖాన్,అనిల్,జావీద్,శారదా రెడ్డి,నాగమణి,మంజుల,వినుతాబాయి,చరణ్,కొత్తపల్లి మహేష్,నూరుల్లా,చిప్పిలి మల్లికార్జున రెడ్డి,జబి,నవాజ్,యాసిన్,నజీర్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# తప్పుడు పత్రాలు సృష్టించి మా ఇంటి స్థలాలపై కన్నేశారు

## - మా తాత్కాలిక కట్టడాలను కూల్చివేశారు
## - న్యాయం చేయాలంటూ అధికారులకు బాధితులు విజ్ఞప్తి
## - స్థలం వద్దకు వెళ్లి పరిశీలించిన రెవెన్యూ అధికారులు





మదనపల్లె (ప్రజా సీమ) : పట్టణంలోని బైపాస్ రోడ్డు,శ్రీదేవి గార్డెన్స్ పక్కన ఉన్న సర్వే నెంబర్ 67 నందు 1997లో 1.55 సెంట్ల భూమిని తాము 44 మంది శ్రీ చౌడేశ్వరి మహిళా సేవా సొసైటీ నుండి కొనుగోలు చేయడం జరిగిందని,అయితే అప్పటి పరిస్థితుల ప్రభావం వల్ల ఇళ్లను నిర్మించుకోలేకపోయామని బాధితులు తెలిపార. అయితే ఈ మధ్యకాలంలో ఆలూరి సుధాకర్ బాబు,జింకా నరసింహులు అనేవారు యర్రపురెడ్డి అనే వ్యక్తి దగ్గర వారు సదరు భూమిని కొనుగోలు చేసినట్లు తప్పుడు పత్రాలు సృష్టించారని బాధితులు ఆరోపించారు. ఆ భూమి వారికే వర్తిస్తుందని 2011లో కోర్టు నుండి అసలు హక్కుదారులైన మాకు నోటీసులు పంపించారన్నారు. తాము సైతం కోర్టును ఆశ్రయించగా మా రిజిస్ట్రేషన్ పత్రాలు పరిశీలించి 20 మందికి ఇంజెక్షన్ ఆర్డర్ ఇచ్చిందన్నారు. ఇదిలా ఉండగా మా స్థలాల్లో మేము తాత్కాలికంగా ఇళ్లను నిర్మించుకుంటుంటే వారి అనుచరులు,ప్రజాసంఘాల వారిని పురమాయించి నిర్మాణాలను తొలగించి మాపై దౌర్జన్యానికి పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై పీజీఆర్ఎస్ నందు ఫిర్యాదు చేయడం జరిగిందని,అదేవిధంగా మా స్థలాల్లో టెంట్ ఏర్పాటు చేసి నిరసన తెలిపామన్నారు. ఇదిలా ఉండగా సోమవారం ఇన్చార్జి తహసిల్దార్ వెంకటస్వామి,ఆర్.ఐ బాలసుబ్రమణ్యం,సర్వేయర్ సుబ్రహ్మణ్యంలు సదరు స్థలానికి వెళ్లి బాధితుల వివరణ తీసుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఇరువర్గాల వారి పత్రాలను పరిశీలించి నివేదికను జిల్లా కలెక్టరుకి పంపించి బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఆలూరి సుధాకర్ బాబు,జింకా నరసింహులు నుండి మాకు రక్షణ కల్పించి,మా స్థలాలను మాకు ఇప్పించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# దేశభక్తి,త్యాగానికి ప్రతిరూపం టిప్పు సుల్తాన్

## - వర్ధంతి వేళ కొనియాడిన డాక్టర్ ఎస్.కె.బాషా



మదనపల్లె (ప్రజా సీమ) : దేశభక్తి,త్యాగం,బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతి రేకంగా పోరాడిన తొలి యోధులలో టిప్పు సుల్తాన్ ఒకరని,ఆయన ధైర్య సాహసాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని ఎపి కాంగ్రెస్ మైనార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్.కె.బాషా అన్నారు.సోమవారం టిప్పు సుల్తాన్ వర్ధంతిని పురస్కరించుకొని నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిప్పు సుల్తాన్ పాలనలో అన్ని మతాల వారు సమాన గౌరవం పొందారని,మత సామరస్యానికి లౌకికవాదానికి నిదర్శనమని గుర్తు చేశారు.వ్యవసాయం, వాణిజ్యం,సైనిక రంగాల్లో టిప్పు సుల్తాన్ ప్రవేశపెట్టిన సంస్కరణలను కొనియాడారు.టిప్పు సుల్తాన్ ?1799 మే 4వ తేదీన నాలుగవ ఆంగ్లో మైసూర్ యుద్ధంలో శ్రీరంగపట్నం కోటను రక్షిస్తూ వీరమరణం పొందారని గుర్తుచేశారు.నేటికి ఆయన మరణించి 227 ఏళ్లు పూర్తయ్యాయన్నారు.దక్షిణ భారతదేశంలో అత్యంత గొప్ప చక్రవర్తులలో టిప్పు సుల్తాన్ ఒకరని కొనియాడారు.

# కేరళలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం హర్షణీయం

## - డా.తులసిరెడ్డి



వేంపల్లె నేటి పత్రిక ప్రజాసీమ: కేరళం రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో పదేళ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ అధికారంలోకి రావడం హర్షణీయం అని ఏపిసిసి మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. సోమవారం కేరళం రాష్ట్ర ఎన్నికల ఫలితాలపై సంతోషం వ్యక్తం చేస్తూ కార్యకర్తల కు మిఠాయిలు పంచిపెట్టారు. తులసిరెడ్డి మాట్లాడుతూ కేరళం ప్రజలు మార్పు కోరుకున్నారని, దీంతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. అలాగే కేంద్రంలో కూడా ప్రజలు మార్పు కోరుకుంటున్నారని ఇప్పటికే మూడు పర్యాయాలు మోడీ నాయకత్వంలో బిజెపి అధికారంలో ఉందని, వచ్చే ఎన్నికల్లో ప్రజలు మార్పు కోరి, బిజెపి ప్రభుత్వాన్ని మార్చి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు సుబ్రమణ్యం, నియోజకవర్గ ఇంచార్జ్ ధృవకుమార్ రెడ్డి, నాయకులు అమర్నాథరెడ్డి, ఉత్తన్న, బద్రీ, రాఘవయ్య, రామయ్య, బాబావల్లి తదితరులు పాల్గొన్నారు.

# సిద్దవటం డిప్యూటీ రేంజర్ కు పదోన్నతి




సిద్దవటం ప్రజా సీమ : సిద్దవటం అటవీశాఖలో డిప్యూటీ రేంజర్ గా పనిచేస్తున్న కే ఓబులేసు కు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ గా పదోన్నతి కల్పిస్తూ ముద్దనూరు రేంజర్ గా పోస్టింగ్ ఇచ్చారు. సిద్దవటం అటవీశాఖ కార్యాలయంలో 9 జులై 2022 సంవత్సరంలో డిప్యూటీ రేంజర్ గా ఓబులేసు బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు ప్రిన్సిపల్ చీఫ్ కన్సర్వేటర్ అఫ్ ఫారెస్ట్ చలపతి రావు శాఖపరమైన పదోన్నతి ప్యానల్ 2025-26 సంవత్సరంలో సీనియారిటి ప్రాతిపదికన ఈ ఏడాది ఏప్రిల్ 30 న డిప్యూటీ రేంజర్ గా పనిచేస్తున్న ఓబులేసు కు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ గా పదోన్నతి ఇస్తూ ముద్దనూరు రేంజర్ గా నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈనేపథ్యంలో ఆయన ముద్దనూరు రేంజ్ లో రేంజర్ గా బాధ్యతలు స్వీకరించనున్నారు.

# మహిళా బిల్లును అడ్డుకున్న కాంగ్రెస్, డీఎంకే వంటి పార్టీలకు ఘోర పరాజయం

## - డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ

దర్శి, మే 4 : మహిళ సాధికారికత బిల్లును వ్యతిరేకించిన రాజకీయ పార్టీలకు నేడు ప్రజలు బుద్ధి చెప్పారని ఆమె అభిప్రాయపడ్డారు. డబల్ ఇంజన్ సర్కార్ తోనే అభివృద్ధి సాధ్యమని నమ్మి గౌరవ ప్రధానమంత్రి వర్యులు నరేంద్ర మోడీ గారికి భారత దేశంలో నిన్న జరిగిన అనేక రాష్ట్రాల ఎన్నికల్లో బిజెపి పక్షాలు విజయం దేశాభివృద్ధికి ఒక మలుపుగా చెప్పవచ్చన్నారు. కాంగ్రెస్ ఘోరంగా ఓడిపోయిందని కాంగ్రెస్ కూటమి పక్షాలు కూడా కూలిపోయాయని ఆమె అన్నారు. అస్సాం, బెంగాల్, కేరళలో కాంగ్రెస్ లెఫ్ట్ పార్టీలకు, తమిళనాడులో డీఎంకేకు ఎన్నికలు చెంపపెట్టుగా మారాయి అన్నారు. ప్రజాభిమానంతో కొత్తగా పార్టీ పెట్టిన సినీ నటుడు విజయ్ విజయదుంది బి మోగించడం ఆహ్వానించదగ్గ విషయం అన్నారు. ప్రజాదరణ పొందిన పార్టీలకు ప్రజలు పట్టం కట్టారు అన్నారు. భారతదేశంలో అభివృద్ధి సంక్షేమం సమానత్వం మైనార్టీల హక్కుల పరిరక్షణ బిజెపి ఎన్డీఏ కూటమితోనే సాధ్యమని ప్రజలు విశ్వసించారని అందుకే బెంగాల్లో మూడుసార్లు సీఎం గా ఉన్న మమతా బెనర్జీని ఓడించి బిజెపికి పట్టం కట్టారని ఆమె అన్నారు. మహిళ బిల్లును వ్యతిరేకించడం నియోజకవర్గాల పునర్విభజన బిల్లును వ్యతిరేకించిన రాజకీయ పక్షాలకు ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం జరిగిందన్నారు. ఎన్డీఏ డబల్ ఇంజన్ సర్కారుకు జరిగిన ఎన్నికలు మరింత బలోపేతం చేసి భారతదేశ సర్వతోముఖాభివృద్ధి బాటలు వేయడం జరిగిందని నరేంద్ర మోడీ గారు భారతదేశం, ప్రపంచంలోనే గర్వించే విధంగా ముందుకు తీసుకెళ్తారని ఆమె విశ్వసించారు.

# పది ఫలితాల్లో చరిత్ర సృష్టించిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు

## - అభినందించి సత్కరించిన జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

## - జిల్లాను ముందు వరుసలో నిలపడంపై ప్రశంసలు





మదనపల్లె (ప్రజా సీమ) : 10వ తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అభినందించారు.సోమవారం మదనపల్లె కలెక్టరేట్‌లో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడిన కలెక్టర్,వారి కృషి,పట్టుదల,క్రమశిక్షణనే ఈ విజయానికి కారణమని ప్రశంసించారు.జిల్లాలో ఈసారి సాధించిన 10వ తరగతి ఫలితాలు విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాదిగా నిలుస్తాయని కలెక్టర్ పేర్కొన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు కూడా సరైన మార్గదర్శకత్వం,నిరంతర శ్రమతో ఉన్నత శిఖరాలను చేరు కోవచ్చని ఈ ఫలితాలు నిరూపిస్తున్నాయన్నారు. ఇంటర్మీడియట్‌లో తమ ఆసక్తి,లక్ష్యాలకు అనుగుణంగా సబ్జెక్టులను ఎంపిక చేసుకుని,స్పష్టమైన ప్రణాళికతో ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు.విద్యార్థుల విజయాల్లో తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని అభినం దించారు.అత్యుత్తమ మార్కులు సాధించిన ఆర్.డి. వైష్ణవి 595/600, జెడ్పీ ఉన్నత పాఠశాల కోటపల్లి బాలికలు (పీలేరు మండలం),జి.ఆదివిష్ణు 592/600 వివేకానంద మునిసిపల్ హైస్కూల్,మదనపల్లె,జి.కీర్తన 591/600 ఏపీ మోడల్ స్కూల్ చిన్నమండెం,డి.అఖిల 591/600,ఏపీ మోడల్ స్కూల్,పెనగలూరు,ఎన్.సుష్మా తాజ్ 590/600,జెడ్పీ ఉన్నత పాఠశాల,మాసాపేట (రాయచోటి మండలం) జిల్లా యంత్రాంగం తరపున విజేతలందరికీ కలెక్టర్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి కె.సుబ్రహ్మణ్యం,సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ అనురాధ,ఎంఈఓ ప్రభాకర్ రెడ్డి,సంబంధిత అధికారులు,ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ,పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

## - మిట్స్ ఎన్.సి.సి,సత్సంగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవగాహన







మదనపల్లె (ప్రజా సీమ) : మదనపల్లె సమీపంలో గల (మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీలోని ఎన్.ఎస్.ఎస్ మరియు ఎన్.సి.సి విద్యార్థులు మదనపల్లెలోని సత్సంగ్ ఫౌండేషన్ వారి సహకారంతో సోమవారం నిర్వహించిన మైభూమి క్లీన్-అప్ డ్రైవ్ మరియు కమ్యూనిటీ అవగాహన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు,స్వచ్ఛంద సేవకులు,అధ్యాపకులు మరియు స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.వారు పరిసరాల పరిశుభ్రత,పర్యావరణ పరిరక్షణ మరియు సామాజిక బాధ్యత గురించి ప్రజల్లో అవగాహన కల్పించారు.ఇందులో భాగంగా ప్రజా ప్రదేశాలు,కాలనీలు మరియు పరిసర ప్రాంతాలను శుభ్రం చేసి,చెత్తను తొలగించారు.అదనంగా,ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం,చెత్తను వర్గీకరించడం,పరిశుభ్రమైన జీవనశైలిని పాటించడం మరియు పర్యావరణాన్ని కాపాడడం వంటి అంశాలపై ర్యాలీలు మరియు పోస్టర్ ప్రచారాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మాట్లాడుతూ యువత సమాజ అభివృద్ధిలో ముఖ్య పాత్ర పోషించాలన్నారు.స్వచ్ఛమైన భూమి - ఆరోగ్యకరమైన సమాజమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని సూచించారు.అలాగే సత్సంగ్ ఫౌండేషన్ ప్రతినిధి డాక్టర్ ఆదర్శ్ మాట్లాడుతూ సేవా కార్యక్రమాల్లో విద్యార్థుల చురుకైన పాల్గొనడాన్ని అభినందించి,భవిష్యత్తులో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా సమాజంలో పరిశుభ్రత,పర్యావరణ పరిరక్షణ మరియు సామాజిక సేవ పట్ల అవగాహన మరింత పెరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ మరియు ఎన్.సి.సి విద్యార్థులను వైస్ ఛాన్సులర్ డాక్టర్ సి.యువరాజ్ మరియు అధ్యాపకులు అభినందించారు.

# జిల్లాలో హెచ్ఐవీ నియంత్రణ మరియు నివారణ కార్యక్రమాలను మరింత బలోపేతం చేయాలి

## - జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్,ఐ. ఏ.ఎస్



బాపట్ల, (ప్రజా సీమ) మే 4 : జిల్లాలో హెచ్ఐవీ నియంత్రణ మరియు నివారణ కార్యక్రమాలను మరింత బలోపేతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని న్యూ వి సి హల్ నందు డియం ఽ హెచ్ ఓ వైద్య అధికారులతో జిల్లా లో హెచ్ ఐ వి నిర్మలన పై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో హెచ్ఐవీ నియంత్రణ మరియు నివారణ కార్యక్రమాలను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా, "95-95-99" టార్గెట్ సాధనపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, హెచ్ఐవీ బాధితులలో 95% మందిని గుర్తించడం, గుర్తించిన వారిలో 95% మందికి చికిత్స అందించడం, చికిత్స పొందుతున్న వారిలో 99% మందిలో వైరల్ లోడ్‌ను నియంత్రణలో ఉంచడం ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. డిసెంబర్ 2026 నాటికి ఈ లక్ష్యాలను చేరుకోవడానికి సమగ్ర కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాల్సిన అవసరాన్ని ఉందన్నారు. జిల్లా కలెక్టర్ గారు అన్ని విభాగాల సమన్వయంతో సమర్థవంతంగా పని చేసి, నిర్ణీత గడువులోగా 95-95-99 లక్ష్యాలను సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ విజయమ్మ, లెప్రసీ, ఎయిడ్స్ ఽ టిబి విభాగానికి చెందిన డాక్టర్ హెచ్.డి. సాదిక్, టెక్నికల్ ఎక్స్‌పర్ట్ శ్రీ శశిధర్ రెడ్డి, జూూ ప్రతినిధి శ్రీ చైతన్య, శ్రీ హుల్కేష్ సహయోగి, హీూూ, చీఎవీ, ఞూ మరియు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్ అర్జీలను సత్వరం అత్యంత నాణ్యతగా పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**



అనంతపురం, (ప్రజా సీమ) మే 4 : అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్), రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహించగా, ఇందులో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, అసిస్టెంట్ కలెక్టర్ సుయాశ్ కుమార్, డిఆర్ఓ ఏ.మలోల, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు రమేష్ రెడ్డి, రామ్మోహన్, ఆనంద్, డిపిఓ నాగరాజునాయుడు, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 405 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించడం జరిగింది. ఇందులో అర్జీదారులతో మాట్లాడి వారి సమస్యలకు వెంటనే పరిష్కారం చూపించాలని అధికారులకు అక్కడికక్కడే జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ అర్జీలను సత్వరం అత్యంత నాణ్యతగా పరిష్కరించాలని, ఇందులో ఎలాంటి అలసత్వం ఉండరాదన్నారు. ఆయా శాఖల అధికారులు గడువులోపు అర్జీలను పరిష్కరించడం చేయాలన్నారు. ప్రతిరోజు అర్జీలను మానిటర్ చేయాలని, గడువు తీరకముందే అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చేయాలని ఆదేశించారు. అర్జీలను ఎలాంటి పెండింగ్ ఉంచరాదని, పెండింగ్ ఉన్న అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ అర్జీలను ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిపిఓ అశోక్ కుమార్, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, డ్వామా పిడి సలీమ్ భాష, జిల్లా వ్యవసాయ అధికారి రవి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ సురేష్, పీఆర్ ఎస్ఈ సుబ్బరాయుడు, ఆర్టీసీ ఆర్ఎం శ్రీలక్ష్మి, డిఎండబ్ల్యుఓ రామసుబ్బారెడ్డి, డిటిడబ్ల్యుఓ శ్రీనివాసరావు, హార్టికల్చర్ డిడి ఉమాదేవి, ఎపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, హౌసింగ్ పిడి శైలజ, పశు సంవర్ధక శాఖ జెడి ప్రేమ్ చంద్, జిల్లా టూరిజం అధికారి జయ కుమార్ బాబు, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూకొఠారి, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథరెడ్డి, హెచ్.ఎల్.సి ఎస్ఈ సుధాకర్ రావు, బిసి కార్పొరేషన్ ఈడి సుబ్రమణ్యం, ఆర్ఐఓ వెంకటరమణ నాయక్, డిఈఓ ప్రసాద్ బాబు, ఎల్డిఎం నరేష్ రెడ్డి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి శ్రీనివాసయాదవ్, కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్లు యుగేశ్వరిదేవి, వసంతలత, ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఫెయిల్ విద్యార్థులపై ప్రత్యేక దృష్టి

**- సప్లిమెంటరీలో ఉత్తీర్ణతే లక్ష్యం: అధికారులకు దిశానిర్దేశం**

**- విద్యార్థుల్లో స్ఫూర్తి నింపాలి - స్పెషల్ ఆఫీసర్లకు కలెక్టర్ సూచనలు**

**- 3,375 మంది ఫెయిల్ విద్యార్థులపై ప్రత్యేక కార్యాచరణ**

**- రెమెడియల్ క్లాసులతో విద్యార్థులకు నూతన ఆశలు**

**- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



నంద్యాల, (ప్రజా సీమ) మే 4 : పదవ తరగతి పరీక్షల్లో విఫలమైన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి, వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందించి సప్లిమెంటరీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్హా జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పీజీఆర్ఎస్ హాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక అనంతరం నిర్వహించిన సమీక్ష సమావేశంలో స్పెషల్ ఆఫీసర్లకు కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. జిల్లా పదో తరగతి ఫలితాలు రాష్ట్ర స్థాయిలో మెరుగ్గా ఉన్నప్పటికీ, ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 3,375 మంది విద్యార్థులు ఫెయిల్ కావడం ఆందోళనకరమని కలెక్టర్ పేర్కొన్నారు. ముఖ్యంగా సైన్స్, గణితం సబ్జెక్టుల్లో ఎక్కువ మంది విఫలమవ్వగా, తెలుగులో కూడా విద్యార్థులు ఫెయిల్ కావడం గమనార్హమని చెప్పారు. ఒకటి, రెండు లేదా మూడు సబ్జెక్టుల్లో విఫలమైన విద్యార్థుల వివరాలను సవివరంగా విశ్లేషించి, వారికి తగిన విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఫెయిల్ అయిన విద్యార్థుల కోసం ప్రతి రోజు ఉదయం 8:30 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు రెమెడియల్ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 20 మందికి పైగా విద్యార్థులు విఫలమైన పాఠశాలలలోనే ఈ తరగతులు నిర్వహించాలన్నారు. స్పెషల్ ఆఫీసర్లు, తహశీల్దార్లు, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు ఈ తరగతులను క్రమం తప్పకుండా తనిఖీ చేసి, విద్యార్థుల్లో నమ్మకం కలిగించేలా ప్రోత్సహించాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థుల డేటా సేకరణకు సంబంధించి తల్లిదండ్రుల సరైన ఫోన్ నంబర్లను నమోదు చేసి డేటాను శుద్ధి చేయాలని ఆదేశించారు. ఫెయిల్ అయిన విద్యార్థులను సంప్రదించే ప్రయత్నాల్లో అనేక ఫోన్ నంబర్లు అందుబాటులో లేకపోవడం వంటి సమస్యలను సరిదిద్ది తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే, అధికారుల పనితీరులో బాధ్యతాయుత ధోరణి అవసరమన్నారు. తనిఖీలకు సంబంధించిన ఫోటోలను గ్రూపుల్లో కాకుండా నేరుగా తమకు పంపాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లను కనీసం 10 శాతం పెంచే దిశగా కృషి చేయాలని, నాణ్యత లేని ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను గుర్తించి వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న యూనిఫాంలు, విద్యా కానుక కిట్లు, పాఠ్యపుస్తకాలు, పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యాలను ప్రజలకు వివరించి, ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం పెంచాలని అన్నారు. అంగన్వాడీ సిబ్బంది మరియు విద్యాశాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి మొదటి తరగతిలో అడ్మిషన్లను పెంచేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డీఆర్వో రాము నాయక్, ఆర్డీఓ విశ్వనాథ్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, డీఈఓ జనార్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఈ ప్రతిభ పదిలం.. భవిష్యత్తుకు అందలం

**- ఇదే స్ఫూర్తితో జీవితంలో ఉన్నతంగా ఎదగాలి - సత్ఫలితాలిచ్చిన 100 రోజుల కార్యాచరణ వ్యూహం - 72 శాతం ప్రథమ శ్రేణి ఉత్తీర్ణత ఓ చారిత్రక ఘట్టం - జిల్లాను ముందంజలో నిలిపిన ప్రతిఒక్కరికీ అభినందనలు - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**- భవిష్యత్తుకు ప్రేరణగా లంచ్ విత్ కలెక్టర్ కార్యక్రమం**







ఎన్టీఆర్ జిల్లా, (ప్రజా సీమ)మే 4 : జిల్లాలో ఈ సంవత్సరం పదో తరగతి ఫలితాలు గణనీయమైన పురోగతిని నమోదు చేశాయని.. విద్యార్థులు తమ ప్రతిభను, జ్ఞాపకాలను పదిలంగా కాపాడుకుంటూ అదే స్ఫూర్తితో భవిష్యత్తులో మరింత ఉన్నత లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. ఇటీవల విడుదలైన పదో తరగతి పరీక్షల ఫలితాల్లో జిల్లాలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు సంబంధించి 580, అంతకంటే ఎక్కువ మార్కులు సాధించిన 31 మంది విద్యార్థులు, మండల టాపర్లు, తల్లిదండ్రులు, ప్రధానోపాధ్యాయులతో పాటు 100 శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులను సత్కరించే కార్యక్రమం సోమవారం నగరంలోని పటమట, సాయి జువెల్ కన్వెన్షన్ సెంటర్లో జరిగింది. అదేవిధంగా భవిష్యత్తుకు ప్రేరణగా నిలిచేందుకు టాపర్స్కు లంచ్ విత్ కలెక్టర్ కార్యక్రమం నిర్వహించారు. ప్రతిభావంతులైన విద్యార్థులతో కలిసి కలెక్టర్ మధ్యాహ్న భోజనం చేశారు. విద్యార్థులను పతకాలు, ప్రశంసా పత్రాలు, శాలువాలతో సత్కరించారు. మున్ముందు మరిన్ని విజయాలు సొంతం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ గౌరవ సీఎం, గౌరవ డిప్యూటీ సీఎం, గౌరవ విద్యాశాఖ మంత్రితో పాటు విద్యాశాఖ ఉన్నతాధికారుల ప్రత్యేక చొరవ ఫలితంగా ఈ ఏడాది పదో తరగతిలో మంచి ఫలితాలు సాధించడం జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేసిన 100 రోజుల కార్యాచరణ ప్రణాళికా వ్యూహం అద్భుత ఫలితాలు ఇచ్చిందని.. 72 శాతం ప్రథమ శ్రేణి ఉత్తీర్ణత ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రతిరోజూ స్లిప్ టెస్టులు నిర్వహించి బలాలు, బలహీనతలను గుర్తించి విద్యా సముపార్జనలో సమస్యలను తొలగించడం జరిగిందన్నారు. ఈ కార్యాచరణ ప్రణాళిక విద్యార్థుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపి మంచి ఫలితాల సాధనకు దోహదం చేసిందని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు.

**ప్రతిభను గుర్తించి.. భవితకు ప్రేరణగా నిలిచి:** వచ్చే ఏడాది పదో తరగతి పరీక్షల్లో మరింత ఉన్నత విజయాలు సొంతం చేసుకునేలా విద్యార్థులను ప్రోత్సహించే లక్ష్యంతో ఈ సత్కార కార్యక్రమంతో పాటు లంచ్ విత్ కలెక్టర్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. మహమ్మద్ ఎ.ఫర్హీన్ 595 మార్కులు, కె.నాగదుర్గారాణి 593 మార్కులు, జి.నిత్య సాత్విక 591 మార్కులతో ఇలా ఎందరో విద్యార్థులు అందరికీ ఆదర్శంగా నిలిచారని.. జిల్లాను ముందు వరుసలో నిలిపేందుకు కృషిచేశారన్నారు. ఈ విజయంలో భాగస్వాములైన విద్యా శాఖ అధికారులు, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, ముఖ్యంగా తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ ర్కొన్నారు.

**మార్గదర్శులు చేయందించాలి:** పదో తరగతి పరీక్షల్లో ప్రతిభ చూపిన చిన్నారులు వారి కెరీర్ కలలను ఆవిష్కరించారని.. ప్రతిభకు పేదరికం అడ్డు కాదని నిరూపించిన ఈ విద్యార్థులు తమ లక్ష్యాలను చేరుకునేందుకు మనసున్న మార్గదర్శులు పీ4 కార్యక్రమం ద్వారా ముందుకు రావాలని కలెక్టర్ లక్ష్మీశ పిలుపునిచ్చారు. ఈ ఆణిముత్యాలకు చేయూతనందించి బంగారు భవిష్యత్తు అందించేందుకు ముందుకొచ్చి, ప్రభుత్వం చేస్తున్న కృషికి తోడుగా నిలవాలని కోరుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల ద్వారా నాణ్యమైన విద్యను అందించేందుకు విశేష కృషిచేస్తోందని.. వినూత్న కార్యాచరణతో ముందుకెళ్తోందని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. కార్యక్రమంలో డీఈవో ఎల్.చంద్రకళ, డిప్యూటీ డీఈవోలు సాంబశివరావు, గుర్నాథం, శ్యాంసుందర్, మార్గదర్శి యు.నిరుపమ బలరాం (సాయి మందిర్ కమిటీ)తో పాటు ఎంఈవోలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పెన్నహోబిళం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలను పకడ్బందీగా నిర్వహించాలి

**- భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా పకడ్బందీగా రథోత్సవం నిర్వహించాలి**

**- జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**



అనంతపురం, (ప్రజా సీమ)మే 4 :ఉరవకొండ మండలం పెన్నహోబిళంలో వెలసిన ప్రసిద్ధ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలను పకడ్బందీగా నిర్వహించాలని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా పకడ్బందీగా రథోత్సవం నిర్వహించాలనీ జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో పెన్నహోబిళం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల నిర్వహణపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏప్రిల్ 28వ తేదీ నుంచి మే 9వ తేదీ వరకు నిర్వహిస్తున్న పెన్నహోబిళం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలను సజావుగా నిర్వహించాలన్నారు. ఈనెల 5వ తేదీన నిర్వహించే సూర్యప్రభ వాహనోత్సవం, 6వ తేదీన నిర్వహించే మడుగుతేరు (రథోత్సవం) మరియు ఆ మరుసటి రోజు తదితర కార్యక్రమాల సందర్భంగా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ముఖ్యమైన రథోత్సవం సందర్భంగా భారీగా భక్తులు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేపట్టాలని, రథోత్సవం మరుసటి రోజు కూడా ఎటువంటి సమస్యలు, ఇబ్బందికర పరిస్థితులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. దేవాదాయ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుని అవసరమైన చోట బ్యారీకేడ్ల ఏర్పాటు, క్యూలైన్లలో నిలుచున్న వారికి త్రాగునీటి సరఫరా చేయడం, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయడం, శానిటేషన్ ఎప్పటికప్పుడు శుభ్రం చేయడం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పోలీస్ వారి సూచనలతో ఎంట్రీలకు పలు ఎగ్జిట్ లను ఏర్పాటు చేయాలని, అవసరమైన రోప్ పార్టీలను, బందోబస్తును పకడ్బందీగా పోలీస్ శాఖ ఏర్పాటు చేయాలన్నారు. ఆర్ ఎం ఆర్టీసీ వారు తగినన్ని బస్సులను ఏర్పాటు చేయాలని సూచించారు. గుంతకల్లు ఆర్డీఓ ముందుగా వెళ్లి సూర్య ప్రభ వాహనోత్సవం, రథోత్సవం ఏర్పాట్లను రెండు రోజులపాటు పరిశీలించి అన్ని ఏర్పాట్లను సజావుగా జరిగేలా పర్యవేక్షించాలని సూచించారు. దేవాదాయ శాఖ, ఏపీఎస్పీడీసీఎల్, ఆర్డబ్ల్యూఎస్, పోలీస్ అధికారులు, వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆర్ ఎం ఆర్టీసీ సమన్వయంతో పనిచేసి లోటుపాట్లు లేకుండా బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో గుంతకల్లు ఆర్డీఓ శ్రీనివాస్, జిల్లా దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ సురేష్, జిల్లా ఫైర్ అధికారి శ్రీనివాసరెడ్డి, ఆర్టీసీ రీజనల్ మేనేజర్ శ్రీలక్ష్మి, పెన్నహోబిళం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ అధికారి రమేష్ బాబు, ఉరవకొండ తహసీల్దార్, ఎంపిడిఓ రవి, సిఐ మహానంది, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆరోగ్యం

## బ్రేక్‌ఫాస్ట్‌లో ఇడ్లీ, దోశ తినడం వల్ల బరువు పెరుగుతారా?..

# ఇలాంటి ప్రమాదకర సమస్యలు కూడా!



చాలా మంది ఉదయాన్నే బ్రేక్‌ఫాస్ట్‌లో ఇడ్లీ లేదా దోశ తింటూ ఉంటారు. అయితే కొందరు ఫిట్ చాలెంజర్స్ ఉదయాన్నే ఇడ్లీ, దోశ తినడం వలన బరువు పెరుగుతారని చెబుతుంటారు. అందుకోసం దోశ, ఇడ్లీ తినడం మర్చిపోతుంటారు. అయితే అసలు ఇడ్లీలు, దోశ తినడం వలన నిజంగానే బరువు పెరుగుతారా? దీనిపై ఆరోగ్య నిపుణులు ఏమంటున్నారు? బరువు పెరగకుండా ఉండాలంటే ఎంత మొత్తంలో ఇడ్లీ, దోశ తినాలి అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం. మంచిదే కానీ.. ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌లో ఇడ్లీ, దోశ తినడం మంచిదే. వాటిని తినడం వలన ఎలాంటి బరువు పెరగరని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. వీటిలో ఎక్కువగా కార్బోహైడ్రేట్స్, క్యాలరీలు ఉంటాయని, వాటిని తినడం వలన ఎలాంటి బరువు పెరగరని చెబుతున్నారు. వీటిని తినడం ఆరోగ్యానికి మంచిదేనని సూచిస్తున్నారు. అయితే వీటిని చేసుకునేందుకు ఇందులో వినియోగించే నూనె, చట్నీల్లో వినియోగించే మసాలాలు వలన బరువు పెరిగే అవకాశం ఉంటుందని చెబుతున్నారు. దోశ, ఇడ్లీల వల్ల బరువు పెరగడానికి గల కారణాలు: పిండి పదార్థాలు ఎక్కువగా ఉండటం: దోశ, ఇడ్లీలలో పిండి పదార్థాలు ఎక్కువగా ఉంటాయి. ఇవి శరీరానికి శక్తిని అందించినప్పటికీ, ఎక్కువగా తీసుకోవడం వల్ల కొవ్వుగా మారుతాయి.

నూనె వినియోగం: దోశ వేయడానికి నూనె ఎక్కువగా వాడతారు. దీనివల్ల క్యాలరీలు పెరుగుతాయి. పరిమాణం: దోశ, ఇడ్లీలు ఎంత పరిమాణంలో తింటున్నారనేది కూడా ముఖ్యమైనది. ఎక్కువగా తినడం వల్ల బరువు పెరిగే అవకాశం ఉంది.

దోశ, ఇడ్లీలను ఆరోగ్యకరంగా ఎలా తీసుకోవాలి: తక్కువ పరిమాణంలో తీసుకోవాలి. నూనెను తక్కువగా ఉపయోగించాలి. కూరగాయలు, పప్పులు వంటి పోషక పదార్థాలను ఎక్కువగా తీసుకోవాలి. దోశ పిండిలో రాగులు, సజ్జలు వంటి చిరుధాన్యాలను కలపడం వల్ల పోషక విలువలు పెరుగుతాయి. బరువు తగ్గాలనుకునే వారికి సూచనలు:

దోశ, ఇడ్లీలకు బదులుగా ఉప్మా, పొంగల్, పెసరట్టు వంటి ఇతర ఆరోగ్యకరమైన బ్రేక్‌ఫాస్ట్ ఎంపికలను ఎంచుకోవచ్చు. వ్యాయామం చేయడం వల్ల బరువును నియంత్రించవచ్చు. డైటీషియన్ సలహా మేరకు ఆహారం తీసుకోవడం మంచిది.

# ఇంట్లోనే బీర్ తయారు చేసుకోవడం ఎలా?

**మనదేశంలో ఏ వ్యాపారమైనా లాభనష్టాలు ఉంటాయి కానీ నష్టం లేని వ్యాపారం ఏదైనా ఉందంటే అది లిక్కర్ వ్యాపారమే. షాపు షెట్టర్ తీసిన దగ్గర నుంచి షట్టర్ క్లోజ్ చేసే వరకు నిత్యం జనం రద్దీతో కిటకిటలాడే ఏకైక వ్యాపారం మన దేశంలో ఇదేనని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. అయితే మద్యం తాగేవాళ్లలో చాలామంది బీర్ ఎక్కువగా తాగుతుంటారు. ఎండాకాలం వచ్చిందంటే ఇంకా ఎక్కువగా బీర్లు తాగుతుంటారు. బీర్లలో అనేక రకాల వెరైటీలు ఉంటాయి. అయితే బీరుని ఇంట్లోనే తయారుచేసుకోవచ్చని మీకు తెలుసా? మద్యం షాపులలో దొరికే బీర్ టేస్ట్ మాదిరిగానే ఇంట్లోనే బీర్ ని తయారుచేసుకోవచ్చు. బీరు ప్రిపేన్ చేసుకోడానికి కావాల్సిన పదార్థాలు,తయారీ విధానం ఇక్కడ చూడండి.**







బీర్ చేసుకోడానికి కావాల్సిన పదార్థాలు -గోధుమలు -నల్ల ద్రాక్ష -బిర్యానీ ఆకులు, -పొడి మెంతి ఆకు -బిర్యానీ ఫ్లవర్ -చక్కెర -ఈస్ట్ పౌడర్

బీర్ తయారీ విధానం -ముందుగా ఓ బౌల్ లో గోధుమలు తీసుకొని బాగా కడిగిన తర్వాత కొన్ని నీళ్లు పోసి 1-2 గంటలు నానబెట్టాలి. -తర్వాత ఈ నానబెట్టిన గోధుమలను ఓ గుడ్డపై వేసి రాత్రంతా ఆ గుడ్డను చుట్టూ చుట్టి రాత్రంతా అలాగే ఉంచాలి. -తర్వాత రోజు ఉదయానికి అవి మొలకెత్తిన గింజలుగా అవుతాయి. ఇప్పుడు వీటిని ఎండలో ఎండబెట్టాలి. -గోధుమలు ఎండిన తర్వాత స్టవ్ మీద ఓ పాన్ పెట్టి అందులో వీటిని వేసి బ్రౌనిష్ కలర్ వచ్చేవరకు వేపుకోవాలి. -తర్వాత వాటిని లైట్ గా దంచుకోవాలి. -ఇప్పుడు స్టవ్ మీద ఓ గిన్నె పెట్టి అందులో 2 లీటర్ల నీళ్లు పోసి అవి కొంచెం వేడయ్యాక అందులో ఈ దంచిన గోధుమలను వేసి 20 నిమిషాల పాటు బాగా ఉడకబెట్టాలి. -తర్వాత నీటిలో నుంచి గోధుమలను తీసి ఓ బౌల్ లోకి తీసి పెట్టుకోండి. -ఇప్పుడు ఆ స్టవ్ మీద ఉన్న గోధుమలను ఉడికించిన నీళ్లలోనే బిర్యానీ ఆకులు,పొడి మెంతి ఆకు,బిర్యానీ ఫ్లవర్ వేసి కలిపి 10 నిమిషాల పాటు ఉడికించండి. -తర్వాత నీటిని బాగా వడకట్టుకోండి. అందులోని ఆకులున్నీ తీసి ఓ బౌల్ లో వేసి పక్కనబెట్టేయండి. ఆ నీటిని ఇప్పుడు ఓ డబ్బాలో పోసి అందులో 1 కేజీ చక్కెర,1 స్పూన్ ఈస్ట్ పౌడర్,కొన్ని నల్ల ద్రాక్షలను బాగా పిసికి వేయండి. -తర్వాత డబ్బా మూత పెట్టి ఆ మూత మీద పైపు ముక్క పట్టేంత రంధ్రం చేయండి. -ఆ రంధ్రం గుండా డబ్బాలో ఓ చిన్న పైపు వేసి ఆ పైపు రెండో భాగాన్ని ఇంకో ఖాళీ గిన్నె లేదా సీసాలో పెట్టండి. ఇలా చేయడం వల్ల ఆ ద్రవం ఉన్న డబ్బాలోని గ్యాస్ అంతా పక్కనుండే సీసాలోకి వెళ్లిపోతుంది. -21 రోజుల తర్వాత డబ్బా మూత తీసి పైపు పక్కనపెట్టి అందులోని నీటిని అంతా వడకట్టుకోవాలి. -వడకట్టిన నీరుని ఐదైనా గాజు సీసాలోకి పోయేండి. అంతే బీర్ రెడీ. ఇది షాపులలో దొరికే బీరు టేస్ట్ లానే ఉంటది.

## మోదీ చెప్పిందిదే: ఒక్క చుక్క ఆయిల్ లేకుండా

# లంచ్ ఇలా చేసుకుంటే రోగాలు రమ్మన్నా రావు





ఆరోగ్యమే మహాభాగ్యం అన్న మన పెద్దల మాటలను తాజాగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ మరోసారి గుర్తుచేశారు. హెల్త్ హై తో సబ్ కుచ్ హై(ఆరోగ్యంగా ఉండే అన్నీ ఉన్నట్లే)అని, ఫిట్‌నెస్‌పై ప్రతీ ఒక్కరూ దృష్టిసారించాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. అందరూ తమ ఇళ్లల్లో వంటనూనెను తగ్గించాలని విజ్ఞప్తి చేశారు. ఊబకాయానికి ఇదే ప్రధాన కారణమన్నారు. దీంతో ఆయిల్ లేకుండా ఫుడ్ రెడీ చేసుకోవడం ఎలా ఇప్పుడు ప్రజలు ఇంటర్నెట్ లో తెగ సెర్చ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆయిల్ చుక్క లేకుండా హెల్తీగా ఉండే లంచ్ రెసిపి ఎలా రెడీ చేసుకోవాలో ఇక్కడ చూడండి.

నో ఆయిల్ లంచ్ రెసిపి తయారీకి కావాల్సిన పదార్థాలు -రాజ్మా -అటుకులు -జీలకర్ర పొడి -మిరియాలు -ఉప్పు -పచ్చిమిర్చి -టమాటో -కొత్తిమీర -ఉల్లిపాయ -అవిసె గింజల పొడి -కీర దోసకాయ -క్యారెట్ -నిమ్మరసం

నో ఆయిల్ లంచ్ తయారీ విధానం -1 గ్లాసు రాజ్మాని శుభ్రంగా కడిగి 8 గంటల పాటు నానబెట్టుకోవాలి. - తర్వాత నానిన రాజ్మాని కుక్కర్ గిన్నెలో వేసి ఒక గ్లాస్ నీళ్లు అందులో పోసి మీడియం ఫ్లేమ్ మీద 6-8 విజిల్స్ వచ్చేదాకా ఉడికించాలి. -సాఫ్ట్ గా ఉడికిన రాజ్మాని ఓ గిన్నెలోకి తీసుకొని పక్కనపెట్టుకోండి. -ఇప్పుడు మరో గిన్నెలో 1 కప్పు లావు అటుకులు వేసి శుభ్రంగా కడిగి 10 నిమిషాలు నాననివ్వాలి. -తర్వాత ఓ బౌల్ లో కచ్చాపచ్చాగా దంచుకున్న 1 టీస్పూన్ మిరియాలు, అర టీస్పూన్ జీలకర్ర పొడి, అర టీస్పూన్ అవిసె గింజల పొడి, రుచికి సరిపడా ఉప్పు వేసి మెత్తం కలిసేలా కలిపి పక్కనపెట్టుకోండి. -ఇప్పుడు ఓ గిన్నెలో తొక్క తీసేసి కట్ చేసిన 1 కీరదోస ముక్కలు, 1 క్యారెట్ ని ముక్కలుగా,1 ఉల్లిపాయ చిన్న ముక్కలు,1 పచ్చిమిర్చి ముక్కలు, 1 టమాటో ముక్కలు, సన్నగా తరిగిన కొత్తిమీర, 1 టేబుల్ స్పూన్ నిమ్మరసం, ముందుగా కలిపి ఉంచిన మసాలా పొడిని కొంచెం వేసి మొత్తం కలిసేలా కలుపుకోండి. -ఇప్పుడు ఉడికించిన రాజ్మాలో కలిపి ఉంచుకున్న మసాలా పొడి కొంచెం వేసి మొత్తం కలిసేలా కలిపి పక్కనపెట్టుకోండి. -ఇప్పుడు నానబెట్టగా పొడి పొడిగా మారిన అటుకుల్లో సరిపడా పెరుగు,ఉప్పు వేసి కలిపి పక్కనపెట్టుకోండి. -ఇప్పుడు పల్లెంలో కట్ చేసి ఉంచుకున్న సలాడ్, పెరుగు కలిపిన అటుకులు,రాజ్మా వేసుకుంటే నో ఆయిల్ లంచ్ రెడీ.

# సమ్మర్ స్పెషల్ లస్సీ, సింపుల్‌గా చిటికెలో ఎలా చేసుకోవాలంటే?



సమ్మర్ వచ్చేస్తుంది గురూ. ఎండలు మండిపోవడం ఇప్పటి నుంచే మొదలయ్యాయి. ప్రజలందరూ కూల్ డ్రింక్స్, కూల్ వాటర్ తాగడం మొదలుపెట్టేశారు. ఈ ఎండలో అందరికీ ఎంతో ఇష్టమైన డ్రింక్ ఏదైనా ఉందంటే అది లస్సి. ఇది వేసవికాలంలో శరీరం చల్లగా ఉండడానికి ఉపయోగపడుతుంది. అలాగే శరీర వేడిని తగ్గిస్తుంది. దీనిని తయారుచేయడానికి చాలా మార్గాలు ఉన్నాయి. అందులో ఒకదాని గురించి ఈరోజు ఈ స్టోరీలో తెలుసుకుందాం.


కావలసిన పదార్థాలు: 1 కప్పు పెరుగు 1/2 కప్పు నీరు 2 టేబుల్ స్పూన్లు చక్కెర 1/4 టీస్పూన్ యాలకుల పొడి కొన్ని ఐస్ క్యూబ్స్

తయారీ విధానం: ఒక బ్లెండర్లో పెరుగు, నీరు, చక్కెర మరియు యాలకుల పొడిని వేసుకొని బాగా కలుపుకోవాలి. అదంతా బాగా నునుపుగా లేదా క్రీమీగా అయ్యేంత వరకు బాగా బ్లెండ్ చేసుకోవాలి. ఆ తరువాత అందులో ఐస్ క్యూబ్స్ వేసి మరోసారి బ్లెండ్ చేసుకోవాలి. ఆ తరువాత ఆ లస్సిని గ్లాసులో పోసుకోవాలి. దానిపై బాదం పలుకుల స్లైసెస్ చల్లేస్తే ఎంతో రుచికరమైన, ఆరోగ్యానికి ఎంతగానో మేలు చేసే లస్సి సిద్ధమైనట్లే. మీరూ ఓసారి ట్రై చేయండి మరి.

# సినిమా న్యూస్



## ప్రభాస్ స్ట్రాటజీ వెనుక అసలు ప్లాన్ ఇదేనా?



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ మరోసారి తన వర్క్ కమిట్‌మెంట్‌తో ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారారు. ప్రభాస్ తన ఫ్యాన్స్ అందరూ సంబరపడేలా, అతను మళ్లీ సెట్స్‌లోకి అడుగుపెట్టారు. మే 4 నుంచి కల్కి 2898ఏడీ షూట్ మళ్లీ తిరిగి మొదలవుతుండగా, మే 7 వరకు ఈ షార్ట్ షెడ్యూల్‌లో ప్రభాస్ పాల్గొననున్నారు. కేవలం నాలుగు రోజుల ఈ షెడ్యూల్ పూర్తవగానే, మే 10 నుంచి స్పిరిట్ షూట్‌లో జాయిన్ అవ్వనున్నారు. ఈ వేగవంతమైన మార్పులు, గ్యాప్ లేకుండా కొనసాగుతున్న షూటింగ్ షెడ్యూల్స్ ఇప్పుడు ప్రభాస్ డెడికేషన్‌పై కొత్త చర్చలకు దారి తీస్తున్నాయి.

రీసెంట్ టైమ్ లో పెద్ద స్టార్ హీరోలు సినిమా, సినిమాకీ మధ్య గ్యాప్ తీసుకోవడం సాధారణంగా మారిన తరుణంలో, ప్రభాస్ మాత్రం విభిన్న దృక్పథంతో ముందుకు సాగుతున్నారు. ఒక సినిమా పూర్తయ్యేలోపు మరో సినిమాను స్టార్ట్ చేయడం కాకుండా, ఒకేసారి రెండు భారీ ప్రాజెక్ట్‌లను బ్యాలెన్స్ చేస్తూ ముందుకు వెళ్లడం అతని స్ట్రాటజీగా కనిపిస్తోంది. ఇది కేవలం షూటింగ్ షెడ్యూల్స్‌ను ఫాలో అవ్వడమే కాదు, మార్కెట్‌లో తన ప్రెజెన్స్‌ను నిరంతరం కొనసాగించే ప్లాన్‌గా కూడా విశ్లేషకులు చూస్తున్నారు. ముఖ్యంగా పాన్ ఇండియా మార్కెట్‌లో స్టార్ విలువను నిలబెట్టుకోవాలంటే, కంటెంట్‌తో పాటు కన్సిస్టెంట్ విజిబిలిటీ కూడా కీలకమని ఈ నిర్ణయాలు సూచిస్తున్నాయి. కల్కి 2898ఏడీ వంటి భారీ సై-ఫై ప్రాజెక్ట్ ఒకవైపు, స్పిరిట్ వంటి ఇంటెన్స్ కమర్షియల్ సినిమా మరోవైపు.. ఈ రెండు సినిమాలు జానర్ పరంగా పూర్తిగా భిన్నంగా ఉండటం గమనార్హం. ఒకదాంట్లో ఫ్యూచరిస్టిక్ విజన్, విజువల్ గ్రాండియర్ ఉంటే, మరోదాంట్లో మాస్, ఇంటెన్సిటీ, ఎమోషనల్ డ్రామా ఉండబోతోంది. ఇలాంటి కాంట్రాస్ట్ ఉన్న ప్రాజెక్ట్‌లను ఒకేసారి హ్యాండిల్ చేయడం మామూలు విషయం కాదు. అయితే, ప్రభాస్ ఈ ఛాలెంజ్‌ను స్వీకరించి ముందుకు సాగడం అతని ప్రొఫెషనల్ కమిట్‌మెంట్‌ను స్పష్టంగా చూపిస్తోంది. అయితే ఈ బ్యాక్ టు బ్యాక్ షూట్స్ వెనుక ఉన్న ఫిజికల్ మరియు మెంటల్ డిమాండ్స్ కూడా తక్కువవి కావు. షార్ట్ షెడ్యూల్స్, హెవీ సీన్స్, డిఫరెంట్ క్యారెక్టర్ మూడ్స్.. ఇవన్నీ కలిపి ఒక నటుడిపై భారీ ఒత్తిడిని సృష్టిస్తాయి. అయినప్పటికీ, ప్రభాస్ ఈ ప్రెజర్‌ను మేనేజ్ చేస్తూ, తన ఫిట్‌నెస్ మరియు టైమ్ మేనేజ్‌మెంట్‌పై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. ఈ విషయంలో అతని ప్రొఫెషనలిజం, ప్లానింగ్ ను మెచ్చుకోవాల్సిందే.

మొత్తానికి, ప్రభాస్ ప్రస్తుతం అనుసరిస్తున్న ఈ స్ట్రాటజీ కేవలం షూటింగ్ షెడ్యూల్స్‌కు పరిమితం కాదు. ఇదొక పెద్ద మార్కెట్ గేమ్ ప్లాన్. పాన్ ఇండియా స్థాయిలో తన స్థానాన్ని మరింత బలోపేతం చేయడానికి, నిరంతరంగా ప్రేక్షకుల ముందుకు రావాలనే లక్ష్యంతో తీసుకున్న నిర్ణయంగా ఇది కనిపిస్తోంది. ప్రభాస్ షూటింగ్ ప్లాన్స్ తెలుసుకున్న అతని ఫ్యాన్స్ డార్లింగ్ ఈజ్ బ్యాక్ అనే హ్యాష్ టాగ్ ను సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారు.

## విశ్వంభరలో త్రిష లుక్ వైరల్..




మెగాస్టార్ చిరంజీవి హీరోగా నటిస్తున్న సోషియో ఫాంటసీ ఎపిక్ విశ్వంభర నుంచి వచ్చిన తాజా అప్డేట్ ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. త్రిష కృష్ణన్ పుట్టినరోజు సందర్భంగా విడుదలైన ఆమె క్యారెక్టర్ లుక్ పోస్టర్ కేవలం విజువల్‌గా మాత్రమే కాకుండా కథపై కూడా ఆసక్తిని పెంచేలా ఉంది. ట్రెడిషనల్ లుక్‌లో డివైన్ ఔరాతో కనిపించిన త్రిష, ఈసారి కేవలం గ్లామర్ రోల్‌కే పరిమితం కావడం లేదని క్లియర్ సంకేతాలు ఇస్తోంది. ఇండస్ట్రీ వర్గాల సమాచారం ప్రకారం ఈ సినిమాలో త్రిష పోషించిన అవని క్యారెక్టర్ కథలో కీలక మలుపులు తీసుకొచ్చే కోర్ ఎలిమెంట్‌గా ఉండనుందని తెలుస్తోంది. అంటే, ఈ సినిమా నెరేషన్ మొత్తం ఈ పాత్ర చుట్టూనే తిరిగే అవకాశం ఉందని టాక్ వినిపిస్తోంది.

ఇదే పాయింట్ ఇప్పుడు ఈ ప్రాజెక్ట్‌కు ప్రధాన బలంగా మారుతోంది. ఇప్పటివరకు త్రిష చేసిన పాత్రలతో పోలిస్తే అవని పాత్రలో ఎక్కువ డెప్త్, ఎమోషనల్ వెయిట్ ఉండబోతుందని సమాచారం. కేవలం స్క్రీన్ ప్రెజెన్స్ మాత్రమే కాదు, కథను ముందుకు నడిపించే డ్రైవింగ్ ఫోర్స్‌గా ఆమె పాత్ర ఉండనుండటంతో, ఇది ఆమె కెరీర్‌లో ఒక టర్నింగ్ పాయింట్ అవుతుందా అన్న చర్చ మొదలైంది. గత కొన్నేళ్లుగా సెలెక్టివ్ ప్రాజెక్ట్స్‌తో ముందుకు సాగుతున్న త్రిషకు ఈ సినిమా స్ట్రాంగ్ కంబ్యాక్‌గా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా పాన్ ఇండియా స్థాయిలో రీచ్ ఉన్న ఈ ప్రాజెక్ట్‌లో పవర్‌ఫుల్ రోల్ దక్కడం, ఆమెను మళ్లీ టాప్ లీగ్‌లో నిలబెట్టే ఛాన్స్‌గా ట్రేడ్ విశ్లేషకులు భావిస్తున్నారు.

మరోవైపు, చిరంజీవి- త్రిష కాంబినేషన్ కూడా ఈ సినిమాకు మరో ముఖ్యమైన హైలైట్‌గా నిలుస్తోంది. గతంలో ఈ జంటకు మంచి ఆన్‌స్క్రీన్ కెమిస్ట్రీ ఉండగా, ఇప్పుడు సోషియో ఫాంటసీ బ్యాక్‌డ్రాప్‌లో వారి పాత్రలు ఎలా డిజైన్ చేయబడ్డాయో అన్నది ఆసక్తికరంగా మారింది. ఒకవైపు మెగాస్టార్ భారీ ఇమేజ్, మరోవైపు కథలో కీలక పాత్రలో త్రిష.. ఈ ఇద్దరి ట్రాక్ సినిమా ఎమోషనల్ కోర్‌ను ఎలా నిర్మిస్తుందో చూడాలి. పైగా డైరెక్టర్ వశిష్ట మల్లిడి ఈ కథను విజువల్‌గా కూడా నెక్స్ట్ లెవల్‌కు తీసుకెళ్లే ప్రయత్నంలో ఉన్నారు. హాలీవుడ్ స్థాయి వీఎఫ్ఎక్స్ స్టూడియోలు పని చేస్తున్న ఈ ప్రాజెక్ట్, విజువల్‌గా కూడా విజువల్ వండర్ గా నిలిచే అవకాశాలున్నాయని టాక్.

ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ దశలో వేగంగా కొనసాగుతోంది. భారీ బడ్జెట్‌తో యువీ క్రియేషన్స్ నిర్మిస్తున్న ఈ ప్రాజెక్ట్, టాలీవుడ్‌లో నెవర్ బిఫోర్ రేంజ్ ను ప్రేక్షకులకు అందించాలనే టార్గెట్ తో రూపొందుతోంది. మేకర్స్ ఇప్పుడు పర్ఫెక్ట్ రిలీజ్ డేట్‌ను ఫైనలైజ్ చేసే పనిలో ఉన్నారు. మరోవైపు, త్రిష లుక్ సోషల్ మీడియాలో ఇప్పటికే వైరల్ అవుతూ, ఫ్యాన్స్ నుంచి పాజిటివ్ రెస్పాన్స్ ను అందుకుంటోంది.

## బాహుబలి 2 (X) దురంధర్ 2 : తొమ్మిదేళ్లలో మార్కెట్ స్పీడ్ ఎలా పెరిగిందంటే?

భారతీయ చలనచిత్ర పరిశ్రమలో వసూళ్ల ప్రభంజనానికి సరికొత్త అర్థం చెప్పిన చిత్రం -బాహుబలి 2-. ఎస్.ఎస్. రాజమౌళి సృష్టించిన ఈ అద్భుతం ప్రపంచవ్యాప్తంగా సుమారు 1788 కోట్ల రూపాయల లైఫ్ టైమ్ వసూళ్లను సాధించి అప్పట్లో సరికొత్త రికార్డులను నెలకొల్పింది. అయితే సరిగ్గా తొమ్మిదేళ్ల తర్వాత 2026లో విడుదలైన ఆదిత్య ధర్ దర్శకత్వంలోని -దురంధర్ 2: ది రివెంజ్- ఆ రికార్డులను సవాల్ చేస్తూ దూసుకుపోతోంది. బాహుబలి తన మొత్తం ప్రదర్శన కాలంలో సాధించిన ఆ 1788 కోట్ల మైలురాయిని.. దురంధర్ 2 కేవలం 46 రోజుల్లోనే అధిగమించడం ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్ గా మారింది.

శాక్ నిల్క్ లెక్కల ప్రకారం.. బాహుబలి 2 విడుదలైన 46 రోజుల్లో సుమారు 1710 కోట్ల గ్రాస్ వసూళ్లను రాబట్టింది. అదే సమయంలో రణవీర్ సింగ్ నటించిన స్పై యాక్షన్ డ్రామా-దురంధర్ 2- ఏకంగా 1788 కోట్ల మార్కును దాటేసి 1790 కోట్ల దిశగా పరుగు తీస్తోంది. నిజానికి అప్పటి బాహుబలి స్పీడ్ ను ఇప్పుడి దురంధర్ స్పీడ్ తో పోల్చితే రెండు చిత్రాలూ ఇంచుమించు ఒకే వేగంతో వసూళ్లను సాధించాయని చెప్పాలి. అయితే బాహుబలి సాధించిన విజయం ఒక విప్లవం లాంటిది. ఎందుకంటే ఆ సినిమా బాషా భేదం లేకుండా సినిమాలో దమ్ముంటే ప్రేక్షకులు బ్రహ్మరథం పడతారని మొదటిసారిగా నిరూపించింది. గడిచిన తొమ్మిదేళ్లలో కాలమాన పరిస్థితులు.. ప్రేక్షకుల అభిరుచుల్లో స్పష్టమైన మార్పులు వచ్చాయి. బాహుబలి 2 విడుదలైన సమయంలో ఓటీటీ (OTT) ప్లాట్‌ఫారమ్‌ల ప్రభావం ఇంతగా లేదు. కానీ నేడు ఒక సినిమా థియేటర్లలో ఉండగానే డిజిటల్ వినోదం గట్టి పోటీనిస్తోంది. బాహుబలి సమయంల ఐపిఎల్ ప్రభావం ఉంది కానీ ఓటీటీ ప్రభావం తక్కువ. బుల్లితెరపై ఐపీఎల్, బిగ్ బాస్ వంటి వినోద కార్యక్రమాలు కొత్త పుంతలు తొక్కుతున్నా.. ఓటీటీ పోటీ ఉన్నా.. దురంధర్ 2 వంటి సినిమాలకు ప్రేక్షకులు క్యూ కట్టడం గమనార్హం. మంచి కంటెంట్ ఉంటే ఇప్పటికీ ప్రజలు థియేటర్లకు తరలివస్తారని ఈ చిత్రం మరోసారి నిరూపించింది. దురంధర్ 2 సాధించిన ఈ ఘనతలో విదేశీ మార్కెట్ వాటా కూడా కీలకమైంది. ఈ చిత్రం భారతదేశంలో 1362 కోట్ల గ్రాస్ వసూలు చేయగా.. అంతర్జాతీయంగా 426 కోట్లను కొల్లగొట్టింది. ఆమిర్ ఖాన్ -దంగల్- తర్వాత అత్యధిక వసూళ్లు సాధించిన రెండో భారతీయ చిత్రంగా ఇది చరిత్ర సృష్టించింది. ఒక స్పై యాక్షన్ చిత్రం.. అది కూడా రాజమౌళి వంటి దిగ్గజ దర్శకుడి పీరియడ్ డ్రామా



## పెద్దితో హిస్టరీ క్రియేట్ చేయాలని ప్లాన్




పాన్ ఇండియా స్టార్ రామ్ చరణ్ హీరోగా, దర్శకుడు బుచ్చిబాబు సాన తెరకెక్కిస్తున్న భారీ ప్రాజెక్ట్ పెద్ది ప్రస్తుతం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. బాలీవుడ్ స్టార్ జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమా, కేవలం కాస్టింగ్ వల్లే కాదు, రిలీజ్ స్ట్రాటజీ కారణంగా కూడా ప్రత్యేక దృష్టిని ఆకర్షిస్తోంది. ముఖ్యంగా జియో స్టూడియోస్ ఈ సినిమాను నార్త్ మార్కెట్‌లో గ్రాండ్‌గా రిలీజ్ చేయడానికి రూపొందిస్తున్న ప్లాన్ ఇప్పుడు ట్రేడ్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. సౌత్ మార్కెట్‌లో ఇప్పటికే బలమైన స్థానం సంపాదించుకున్న రామ్ చరణ్, ఇప్పుడు నార్త్ ఇండియాలో తన మార్కెట్‌ను మరింత విస్తరించాలనే టార్గెట్ తో ముందుకెళ్తున్నట్లు తెలుస్తోంది. ఈ స్ట్రాటజీలో అత్యంత ఆసక్తికర అంశం నార్త్ ఇండియాలో ప్రీమియర్ షోలు ప్లాన్ చేయడమే. సాధారణంగా ప్రీమియర్స్ అనేవి తెలుగు రాష్ట్రాల్లోనే ఎక్కువగా కనిపించే ట్రెండ్. కానీ పెద్ది కోసం ఈ సౌత్ స్టైల్ రిలీజ్ కల్చర్‌ను నార్త్ మార్కెట్‌లోకి తీసుకెళ్లే ప్రయత్నం జరుగుతుండటం విశేషం. ఇండస్ట్రీ వర్గాల సమాచారం ప్రకారం, రిలీజ్ కు ముందు రాత్రే మల్టీప్లెక్సు ల్లో పెద్దికి సంబంధించిన స్పెషల్ ప్రీమియర్స్ ఏర్పాటు చేయాలని ప్లాన్ చేస్తున్నారట. ఇది కేవలం కలెక్షన్స్ పెంచడానికి మాత్రమే కాదు, ఫ్యాన్స్ హైప్‌ను పీక్స్‌కి తీసుకెళ్లే స్ట్రాటజీగా కూడా భావిస్తున్నారు.

Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: svscollegerjpt@gmail.com. Owner: Vasantha Lakshmi Narasamma